WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana

హైదరాబాద్
శుక్రవారం, 04 ఏప్రిల్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 95
పేజీలు: 08 | వెల: రూ.2:00



## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

### బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఏప్రిల్3(సాక్ష్యం): ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని

మిగతా 2 లో..



## బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

### రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ

న్యూఢిల్లీ,ఏప్రిల్3(సాక్ష్యం): బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్

మిగతా 2 లో..

# వెనక్కి తగ్గండి



## చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు?

- చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్
- గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్
- ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం
- హైకోర్టులోనూ కొనసాగిన విచారణ
- 7వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు
- సుప్రీం ఆదేశాలను పాటిస్తాం
- స్పష్టం చేసిన మంత్రులు



న్యూఢిల్లీ,ఏప్రిల్3(సాక్ష్యం): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు– తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి

మిగతా 2 లో..

# ఎంతకాలం వేచిచూడాలి?

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు..

- ముగిసిన ఇరుపక్షాల వాదనలు
- తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,ఏప్రిల్3(సాక్ష్యం): తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు



ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో

మిగతా 3 లో..

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

## సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్

బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా



న్యూఢిల్లీ,ఏప్రిల్3(సాక్ష్యం): సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో

మిగతా 3 లో..

### శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

హైదరాబాద్, ఏప్రిల3(సాక్ష్యం): శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్

మిగతా 3 లో..

## సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

- సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి మాజీమంత్రి హరీష్ రావు
- సుప్రీం తీర్పు విద్యార్థుల విజయం: కేటీఆర్
- సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు
- విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్

హైదరాబాద్,ఏప్రిల్3(సాక్ష్యం): కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. కంచ గచ్చిబౌలి పర్యావరణ

మిగతా 2 లో..

# దంచి కొట్టింది

## రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

ఉరుములు,మెరుపులతో భారీ వాన

పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి

- హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
- వర్షానికి మినార్ పెచ్చులూడి కిందపడ్డ పెళ్లలు
- అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్
- నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం
- తెలంగాణలో పలు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్,ఏప్రిల్3(సాక్ష్యం): రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో

మిగతా 2 లో..



## వక్ఫ్ బోర్డు తీరుపై హైకోర్టు ఆగ్రహం

### ఖురాన్ స్ఫూర్తికి విరుద్ధమన్న జడ్జి

హైదరాబాద్,ఏప్రిల్3(సాక్ష్యం): దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుపై చర్చ జరుగుతున్న వేళ దాని తీరుపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. దివ్య ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని జస్టిస్ నగేశ్ భీమపాక ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వక్ఫ్ బోర్డు అమలు చేయక పోవడంపై సీరియస్ అయ్యారు. పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పనిచేయట్లేదని జస్టిస్ నగేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్‌లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక ఉటంకించారు. పాదరక్షలు విడిచి ఖురాన్‌లోని అంశాలు చదివి వినిపించారు. అలాగే పిటిషనర్లు సైతం ఖురాన్ స్ఫూర్తిని మరిచిపోయారని వ్యాఖ్యానించారు. వక్ఫ్‌బోర్డుపై హైకోర్టులో గతేడాది పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ముఖ్యంగా ఇబాదత్‌ఖానాను స్వాధీనం చేసుకోవాలని పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు. అయితే ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. గతేడాది మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇబాదత్ ఖానాను స్వాధీనం చేసుకోవాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఇబాదత్ ఖానా నిర్వహణకు కమిటీ– వేయాలని సూచించింది. ఈ నిర్వహణ కమిటీ–లో ఈక్వల్ మెంబర్స్‌కు చోటు– కల్పించాలని ఆదేశించింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పును వక్ఫ్ బోర్డు పెడచెవిన పెట్టింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది. దీనిపై పిటిషనర్ మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. వక్ఫ్ బోర్డు తీరుపై మండిపడింది.

# సంపాదకీయం

## హద్దుల్లో ఉంటూ.. పాలన సాగించాలి!

ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి పోయింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు అనుకూలమైన పనులు నెరవేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. అన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఏం తీర్పు రాబోతోందో అన్నది సర్వత్రా ఉత్కంఠగా ఉంది. గతంలో ఉన్నట్లుగానే చట్టాలు ఉన్నాయని, కొత్తగా ఉప ఎన్నికలు రావడానికి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యలు చేశారు. దీనిపైనా సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సిఎంకు నియంత్రణ లేదా అని ప్రశ్నించింది. అంటే నేతలు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఇకపోతే బిసి రిజర్వేషన్లపై ఢిల్లీ వేదికగా మొత్తం ప్రభుత్వమే తరలి వెళ్లి ధర్నా చేసింది. సిఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ పరివారం వెళ్లింది. నిజానికి ఇదంతా ఓ పద్ధతి ప్రకారం జరగాల్సిన వ్యవహారం. రాజ్యాంగ విలువలు, నిబంధనలతో కూడుకున్న విషయం. దీనిపై తేల్చండి అంటూ..ఢిల్లీకి వెళ్లారు. ధర్మయుద్ధం అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన,ఇస్తున్న హామీలకు కేంద్రాన్ని బాధ్యులుగా చేసి విమర్శలు చేయడం సరికాదు. ఇకపోతే హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అక్కడ పరిశ్రమలు, ఐటి సంస్థలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరి కొత్తగా ఇప్పుడు వివాదంలోకి వచ్చిన 400 ఎకరాల్లో ఐటి పార్కులు అభివృద్ధి చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఓ వైపు ఆందోళనలు జరుగు తున్నా, సుప్రీం విచారణ చేస్తున్నా ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. నిజానికి ఈ 400 ఎకరాలను అర్జంటుగా అమ్మి డబ్బులు చేసుకోవాలన్న ఆత్రుత పాలకుల్లో ఉంది. ఇకపోతే బిఆర్ఎస్ నేతలు గత పాపాలను వదిలి కొత్తగా కాంగ్రెస్ మాత్రమే పాపాలు చేస్తున్నదన్న రీతిలో తెగ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దీంతో తమ పాపాల తాలూకు వాసనలు రాకుండా చూసుకోవాలన్న పనిలో పడ్డారు. అందుకే విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టుల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. వారి పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శలు వచ్చాయి. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. ఈ క్రమంలో గతంలో, ఇప్పుడు అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజలే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ.. ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి అసలుసిసలు కృషి చేయాలి. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చుకోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. ఉచిత పథకాలకు పాతరేయాలి. సన్న బియ్యం ఇస్తున్నామని చంకలు గుద్దుకోకుండా..అర్హులకు అదీ ధరలు పెంచి ఇవ్వాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు కూడా నిజాలు గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉ ండదు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా అన్నది పనుల్లో చూపాలి. ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. సిఎం రేవంత్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. బిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టడమే పాలన కాదు. పనులు కూడా చేస్తూ పోవాలని గుర్తించాలి. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని గుర్తించాలి. చంద్రబాబు ప్రజల సంక్షేమం కోరి ముందుకు అడుగేస్తున్నారు. పెండింగ్ పనుల్లో వేగం పెంచారు. ఇచ్చినహామీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టారు. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.వేగంగా సమస్యల పరిష్కారానికి చర్యలకు పూనుకుంటున్నారు. ఈ క్రమంలో వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

## సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

మొదటిపేజీ తరువాయి..

పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల విజయం. విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు వచ్చింది. కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చిన ఉద్యమకారులు, సెలబ్రిటీలు, పర్యావరణ ప్రేమికులు, మీడియా, సోషల్ మీడియా.. ప్రతి ఒక్కరికీ విద్యార్థుల తరపున ధన్యవాదాలు అని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసిందన్నారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామం. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం, సామాజిక వేత్తల విజయం. హెచ్‌సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

# వెనక్కి తగ్గండి

మొదటిపేజీ తరువాయి..

ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది. ఇదిలా ఉండగా..



ఈ భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టులోనూ విచారణ జరిగిన విషయం తెలిసిందే. సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉన్న 400 ఎకరాల్లోని చెట్లను నరికి వేస్తున్నారని.. అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. ప్రభుత్వం పనులు చేపడుతున్న స్థలాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అప్పటి వరకు చెట్లను నరికివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంపై ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతోందని సుప్రీంకోర్టుకు తెలుపగా.. హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు. సుప్రీంత ఆదేశాల మేరకు నడుచుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది.
ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ-, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని.. న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ఐఈ÷ఖ భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐ-ష.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ- వెయ్యాలని ఆదేశించింది. 6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది. ఫారెస్ట్ ను నాశనం చేసే కార్యక్రమం జరుగుతోంది. చెట్లు-.. నెమళ్ళు.. పక్షులు.. వన్య ప్రాణులు ఉన్నాయి. వంద ఎకరాలను ఎలా కొట్టేశారు. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా సీఎస్ బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మంత్రులు స్పందించారు. సుప్రీం ఆదేశాలు పాటిస్తామని అన్నారు.

## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన

మొదటిపేజీ తరువాయి..

బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో



భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు- థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

మొదటిపేజీ తరువాయి..

మంతర్ లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది



శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు. రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు.

# దంచి కొట్టింది

మొదటిపేజీ తరువాయి..

విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్



అంతరాయాలు లేకుండా జీహెచ్‌ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంపీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్, జీహెచ్‌ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై వరద ప్రభావం వల్ల ట్రాఫిక్ ఏర్పడిందని అరగంటలోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా రపూశి జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నారు. పోలీస్, జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పలు జిల్లాలో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరిక జారీ చేశారు. చార్మినార్ వద్ద పెనుప్రమాదం తప్పింది. గురువారం నగరంలో పడిన భారీ వర్షానికి భాగ్యలక్ష్మి ఆలయం వైపున మినార్ నుంచి పెచ్చులూడి పడ్డాయి. దీంతో పర్యాటకులు భయాందోళనకు గురై.. పరుగులు తీశారు. గతంలో రిపేర్ చేసిన మినార్ నుంచి పెచ్చులూడిపడినట్లు నిర్ధారణ అయింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఊడిపోయిన పెచ్చులను తీసి వేసి అక్కడ క్లీన్ చేశారు.
పెచ్చులూడిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. మినార్‌కు మరోమారు మరమ్మతులు చేస్తామని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ లో ఇవాళ అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం నుంచి ఉరుములతో, మెరుపులతో భారీగా వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీరు ఏరులై పారుతోంది. హైదరాబాద్లో భారీ వర్షం కారణంగా రోడ్లు నీట మునిగాయి. పంజాగుట్ట- ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలిపోయింది. అయితే ఈ ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు.

## కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట

### రైల్‌రోకో కేసు కొట్టివేత

హైదరాబాద్,ఏప్రిల్3(సాక్ష్యం): బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరపు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## హెచ్‌సీయూ భూములపై మొండివైఖరి వీడాలి

హైదరాబాద్, ఏప్రిల3(సాక్ష్యం): హెచ్‌సీయూ భూముల వేలంపై సీఎం రేవంత్‌రెడ్డి మొండివైఖరిని వీడనాడాలని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ హై కోర్టు చీవాట్లు పెడుతున్నా రేవంత్ ప్రభుత్వం తీరు మారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం అంటే బాస్ కాదు ప్రజా సేవకుడని అన్నారు. అర్ధరాత్రి బుల్డోజర్లతో హెచ్‌సీయూ యూనివర్సిటీలోకి ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని చెప్పారు. భూముల వివాదంలో విద్యార్థులను మంత్రులు చులకనగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫ్యూచర్ సిటీకి 14 వేల ఎకరాలు ఉండగా హైదరాబాద్‌లో ఉన్న భూమిని ఎందుకు తీసుకుంటున్నారని నిలదీశారు. హెచ్‌సీయూలో వన్యప్రాణులు లేవని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. దయచేసి కంచె గచ్చిబౌలి 400 ఎకరాలను ఎవరు కొనవద్దని అన్నారు. ఇప్పుడు కంచె గచ్చిబౌలి భూములను ఎవరు కొన్న ఇబ్బందులు పడాల్సివస్తుందని కేటీఆర్ చెప్పారు. మూడేళ్లలో వచ్చేది తమ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలపై ఇదే తమ కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక అతిపెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎవరైనా ఆ భూములు కొంటే మళ్లీ వెనక్కు తీసుకుంటామని తేల్చిచెప్పారు. అద్భుతమైన పార్క్‌గా మార్చి హెచ్‌సీయూకు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రియల్ ఎస్టేట్ ఆలోచన అని విమర్శించారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తాము ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వ భూములంటే ప్రజలవి.. సీఎం ధర్మకర్త మాత్రమేనని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిందిపోయి..ప్రభుత్వ పెద్దలు ఇష్టమొచ్చినట్లుగా చేస్తామంటే కుదరదని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ధీరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య స్ఫూర్తి అని కేటీఆర్ తెలిపారు. నిరంకుశత్వానికి ఎదురొడ్డి పోరాడి అమరత్వం పొందిన కొమురయ్య తెలంగాణ సమాజంలోని పోరాటతత్వానికి నిదర్శనమని ఉద్ఘాటించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం తన ప్రాణాలను పణంగా పెట్టారని కేటీఆర్ అన్నారు.



## బీసీ గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

### అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది
### డిల్లీ బీసీ గర్జాన సభపై టీపీసీసీ చీఫ్

హైదరాబాద్,ఏప్రిల్3(సాక్ష్యం): తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటు-న్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## మూడున్నరేళ్లు కాదు..

### 30 ఏళ్ల తరవాత కూడా విపక్షమే
### అధికారంలోకి వస్తామన్నది పగటి కలలే
### కెటిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన బల్మూరి వెంకట్

హైదరాబాద్,ఏప్రిల్3(సాక్ష్యం): మరో మూడున్నరేళ్ల తరవాత మాదే అధికారం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్తిప్పి కొట్టారు.. బీఆర్ఎస్ మూడున్నరేళ్ల తర్వాతేకాదు.. ముప్పై ఏళ్ల దాకా ప్రతిపక్షంలోనే ఉంటుందని తెలిపాడు. గురువారం నాడాయన మీడియాతో మాట్లాడుతూ.. మీరు చేసిన విధ్వంసానికి మళ్లీ ప్రజలు మిమ్మల్ని క్షమించే పరిస్థి లేదు. కేటీఆర్ ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలోనే ఉన్నారు. మూడున్నరేళ్ల తర్వాత భూములను గుంజుకుంటా అంటున్నడు.. 15నెలల కిందటే ప్రజలు నీ అధికారం గుంజుకున్నది మరిచిపోయినవా అని ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ధారాదత్తం చేసిన భూములను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటదనేదే కేటీఆర్ భయం.. అందుకే అసత్య ప్రచారంతో విద్యార్థులను రెచ్చగొడుతున్నారు.. కవిత, కేటీఆర్, హరీశ్ రావు పోటీ పడుతున్నరు, వాళ్ల మధ్యే అధిపత్యపోరు నడుస్తోంది.. ధరణీపేరుతో రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల భూములను మాయం చేసిన చరిత్ర మీది.. హైదరాబాద్ చుట్టు విలువైన వందల ఎకరాల భూములను అమ్ముకున్న చరిత్రమీది.. మల్లన్న సాగర్ లో ఊర్లకు ఊర్లనే తీసేసిన చరిత్ర మీది.. కాళేశ్వరం కోసం 7వేల ఎకరాల అటవీ భూములు తీసుకున్నది మీ ప్రభుత్వమే.. రాష్ట్రంలో లక్షల ఎకరాల దేవాదాయ భూములు, అసైన్డ్ భూములను చరబట్టిన చరిత్రమీదని ఘాటు విమర్శలు చేశారు. ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసిన చరిత్ర బీఆర్ఎస్ పాలకులది.. ప్రైవేట్ వ్యక్తుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి తెచ్చిన చరిత్ర కాంగ్రెస్ పాలకులది.. ప్రైవేట్ వ్యక్తులకు వెళ్లకుండా 400 ఎకరాల భూమిని న్యాయ స్థానంలో కొట్లాడి ప్రభుత్వానికి దక్కేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది.. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఈ భూమిని ప్రైవేట్ వాళ్ల చేతుల్లోంచి వెనక్కి తీసుకొచ్చే ప్రయత్నం చేయలేదు.. బీఆర్ఎస్, బీజేపీ నేతలు చేస్తున్న అసత్యప్రచారంపై యువకులు, నిరుద్యోగులే వారికి సమాధానం చెప్తారని బల్మూరి వెంకట్ వెల్లడించారు.

## నకిలీ వీడియోలతో దుష్ప్రచారం

హైదరాబాద్,ఏప్రిల్3(సాక్ష్యం): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదైంది. నకిలీ వీడియోలు ప్రచారం చేస్తున్నారంటూ గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో 400 ఎకరాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం భూములను తీసుకోవద్దని, అక్కడున్న చెట్లను తొలగించవద్దని హెచ్‌సీయూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఈ నిరసనలు కాస్త పెద్దఎత్తున ఘర్షణలకు దారి తీశాయి.నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ సైతం చేశారు. ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్దఎత్తున చర్చకు దారి తీసింది. మరోవైపు విద్యార్థుల నిరసనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారాయి. అయితే యూనివర్శిటీలో విద్యార్థుల నిరసనలకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ దిలీప్, క్రిశాంక్‌పై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా కొంతమంది ఎడిట్ చేసిన వీడియోలు వైరల్ చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అందిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టి గులాబీ పార్టీ నేతలపై కేసు బుక్ చేశారు.

# ఎంతకాలం వేచిచూడాలి?



మొదటిపేజీ తరువాయి..

కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్వీని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వీ మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వీ అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వీ కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వీ వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

మొదటిపేజీ తరువాయి..

బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోదీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు-అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు-వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును



వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

## శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. 24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసీ నుంచి డ్రైవర్లు, కండక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రసాదాల వితరణ కేంద్రాలను శోభాయాత్రకు అడ్డు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు.

# దొంగహామీలతో ప్రజలను మోసం చేశారు

### గిరిజనులకు మంత్రి పదవి లేకుండా చేశారు
### మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్3(సాక్ష్యం): దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం.. అయ్యాయి.. దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అధికారికంగా ప్రకటించారు.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.. బంజారా భవన్ ఏర్పాటు- చేశారు, తండాలను గ్రామపంచాతీలుగా ఏర్పాటు-, మంచినీటి సరఫరా ఏర్పాటు, పాలమూరు బిడ్డ, నల్లమల బిడ్డ అనే రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదు.. రైతు బంధు వర్ష కాలంలో 8 వేల కోట్లు-, యాసంగిలో 4 వేల కోట్లను ప్రజలకు ఎగ్గొట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి.. కరోనా సమయంలో కేసీఆర్ రైతు బంధు ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి కుటు-ంబ ఆదాయమే ముఖ్యం.. అయితే లూటీ- లేకుంటే లాఠీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోర్త్ సిటీ- పేరున వేల ఎకరాల భూమిని లాక్కుంటు-న్నారు.. 16 నెలల అవుతున్న పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు.. కేసీఆర్ కిట్టు-, రమజాన్ టోఫా, రైతు బంధు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు బంద్ చేశారని మండిపడ్డారు. గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ప్రభుత్వ భూములు అమ్ముకోవడమే రేవంత్ రెడ్డి పని.. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిన రేవంత్ రెడ్డి.. 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మోసం చేశారు.. దమ్ముంటే గన్మెన్లు, పోలీసులు లేకుండా బోయిన్ గుట్ట తండాకురా...రుణమాఫీ అయిందా లేదా చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

ON LINE AUCTION
Shankar Ramchandra
AUCTIONEERS (GOVERNMENT AUCTIONERS)
128, M.G. Road, Camp, Pune-1. PH.: 26340418

PUNE MUNICIPAL CORPORATION
[ELECTRICAL DEPARTMENT]

On 15/04/2025 from 11:00 AM onwards on our website **www.srauctioneers.co.in.** The following Scrap Material will be sold such as Tube - LED Sodium Vapour Fittings / Ceiling & Stand Fans / Poles / S V Lamps / Chokes / MCB / Holders / Motors / Cables / C I / Feeder Pillars / Fridge / AC / Compressor / Genset / Channels / Angles / MS Pipes etc. Inspection from 04/04/2025, 07/04/2025, 08/04/2025 , 09/04/2025 & 11/04/2025 from 10 am to 04 pm. **@ PMC Main Bldg & PMC ward office** - Yerawada Kalas Dhanori, Dhankawadi & Sahakar Nagar, Tilak Road, Aundh baner, **PMC Hospitals** - Kotnis / Gadi Khana - Savitribai Phule Mandai - Gol & Sonavane - Bhawani Peth - Sutar Malave Clinic - Kelkar road / Shirole road kothi / Sawarkar Bhavan / B. Ambedkar Bhavan - Maldhakka Chowk Mangalwar Peth / A. Sathe Kalamandir - Gunjan Chowk Yerawada / Slaughter House - Kondhwa / Ganesh kala krida manch - Nehru Stadium / **STP Plants** - Erandawane - Near Mhatre Bridge / Vittalwadi- Near Rajaram Bridge / Tanajiwadi- - Near Pmc Colony Wakadewadi / Kharadi- - Near Reliance Mall / Bhairoba - Korgaon Park / Naidu - Near SSPMS School / **Smashan Bhoomi** -Katraj Chowk / Vaikunth - Navi Peth / Kailas - Near SSPMS School / Yerwada - Gunjan Chowk. Note: - Documents & Participation fee to be submitted at auctioneer's office by 14/04/2025 till 5 pm. Only in the form of RTGS/NEFT or DD in favor of Shankar Ramchandra Auctioneers Payable at Pune. Cash will not be accepted. For more details visit our website. Contact no. 8956132120.

## ప్రియుడి మోజులో కన్నపిల్లను కడతేర్చిన కసాయి

సంగారెడ్డి,ఏప్రిల్3(సాక్ష్యం): అమీన్‌పూర్ లో తల్లి తన కడుపున పుట్టిన పిల్లలకు విషమిచ్చి కడతేర్చిన ఘటన సంచలనంగా మారిన విషయం తెలిసిందే. అమ్మతనానికి మాయని మచ్చగా రజిత అనే మహిళ ప్రియుడి మోజులో పడి ముగ్గురు పిల్లలను మృత్యుఒడికి చేర్చింది. ఈ ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు రజితను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ముగ్గురు పిల్లల్ని చంపిన తల్లి రజితను పోలీసులు అరెస్ట్ చేశారు. తల్లి రజితతో పాటు- ప్రియుడు శివను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. ఓ పార్టీలో శివ అనే వ్యక్తితో రజితకు పరిచయం ఏర్పడింది. పదో తరగతి వరకు శివతో కలిసి రజిత చదువుకుంది. ఆ పరిచయం కాస్త అక్రమసంబంధానికి దారితీసింది. గత కొన్ని నెలల నుంచి శివతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోంది రజిత. ఈ క్రమంలో శివతో కలిసి బతకాలని రజిత ప్లాన్ చేసింది.. పెళ్లి అయి ముగ్గురు పిల్లలు ఉన్నందున తనతో ఉండేందుకు ప్రియుడు శివ నిరాకరించాడు. పిల్లల్ని చంపి వస్తే తనతో జీవించేందుకు అవకాశం ఇస్తానని శివ చెప్పాడు. పిల్లలకు పెరుగులో విషం కలిపి చంపేయాలని రజితకు సలహా ఇచ్చాడు. పిల్లలు చచ్చిపోతే భర్త చెన్నయ్యను పోలీసులు అరెస్టు చేస్తారని ఐడియా ఇచ్చాడు.

## బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

హైదరాబాద్, ఏప్రిల3(సాక్ష్యం): ప్రధాని మోదీ పాలనలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బీజేపీ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కల్గిన ప్రతి ఒక్కరికీ ఐదు కిలోల బియ్యం మూడు సంవత్సరాల నుంచి ఉచితంగా అందిస్తోంది నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం' అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలన్ శంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనారిటీ మోర్చానాయకుడు ముహ్మద్ నయీమ్ అన్నారు. మామిడిపల్లి గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా బీజేపీ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని, ఇప్పటి వరకు అందించిన ఉచిత బియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత అంటే తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 76 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. వీటి ద్వారా 2.80 కోట్ల పేద ప్రజలకు లబ్ధిచేకూరుతుందన్నారు. కేంద్రప్రభుత్వం సుమారు 56 శాతం బరిస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 44 శాతం మాత్రమే బరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ షాపుల్లో ఎక్కడ కూడా మోదీ పేరు కానీ, ఆయన ఫొటో కానీ పెట్టలేదన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకంలో కూడా కేంద్ర ప్రభుత్వం వాటా 41శాతం ఉందని, ఈ పథకం ద్వార రాష్ట్ర ప్రభుత్వానికి భారం అధికంగా పడుతుందన్నారు.

## పీపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం శుభవార్త

న్యూఢిల్లీ,ఏప్రిల్3(సాక్ష్యం): ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీపీఎఫ్ ఖాతాలో నామినీ పేరును అప్ డేట్ చేయడానికి లేదా జోడించడానికి ఇకపై ఎటువంటి ఫీజు ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పీపీఎఫ్ లో నామినీ మార్చుకునేందుకు ఇకపై ఛార్జీలుండవు అని దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. ఖాతాలలో నామినీ వివరాలను సవరించడం కోసం ఆర్థిక సంస్థలు ఛార్జీలు విధిస్తున్నాయని ఇటీవల తమ దృష్టికి వచ్చిందని ఆర్థిక మంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ పొదుపు ప్రమోషన్ జనరల్ రూల్స్, 2018లో ఏప్రిల్ 2, 2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అవసరమైన మార్పులు చేయబడ్డాయి, ఖాతాలకు నామినీల మార్పుపై ఛార్జీని తొలగించడం జరిగింది. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా.. చిన్న పొదుపు పథకాలకు నామినేషన్ రద్దు లేదా మార్పు కోసం రూ. 50 రుసుము రద్దు చేయబడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంటు-లో ఆమోదించబడిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 నిబంధనల ప్రకారం, ఇప్పుడు బ్యాంకు ఖాతాదారుల డబ్బు, లాకర్ల చెల్లింపు కోసం నలుగురు వ్యక్తులను నామినీలుగా చేర్చుకోవడానికి అనుమతిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS

## కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఎల్‌బి నగర్ బ్రాంచ్, చిరునామా : 3-11-114, ప్లాట్ నెం.2, 1వ అంతస్థు, శ్రీ నిలయం, ఆర్టీసీ కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074.
ఫోన్ : 040-49501072/7625079163. Email : lbnagar@canfinhomes.com. (CIN No.: L85110KA1987PLC008699)

### స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX - IV - A [see proviso to rule 8 (6)]

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 8 (6) ప్రకారం, బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎల్‌బి నగర్ బ్రాంచ్ వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బకాయి రాబట్టుకొనుటకు తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా వసూలు కొరకు తేది.08.05.2025 న "ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే" అనే ప్రాతిపదికపై వేలం ద్వారా అమ్మకం జరుపబడును.

| వ. నెం. | ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు | డిమాండ్ నోటీస్ తేది | చెల్లించవలసిన బకాయి మొత్తం | రిజర్వు ధర | ధరావత్తు | స్వాధీనతా స్వభావం | స్థిరాస్తి వివరములు |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శ్రీమతి గూడపర్తి స్వప్న, తండ్రి: శ్రీ గూడపర్తి యాదగిరి మరియు శ్రీ ఈపూరు వినోద్ కుమార్, తండ్రి: ఈపూరు రాములు | 02.05.2024 | రూ. 39,08,506/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఎనిమిది వేల ఐదు వందల ఆరు రూపాయలు మాత్రమే) | రూ. 29,10,000/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పది వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,91,000/- (అక్షరాల రెండు లక్షల తొంభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | భౌతిక | హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న నెం. 1-6-174/72/1/ఎ గా గల 162 చ॥గ॥ గల 850 చ॥అ॥ మరియు అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥లలోని ఫస్ట్ ఫ్లోర్ ఎఫ్2. **భూమి హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 10&9, **దక్షిణం:** 20అ॥ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 12, **పడమర:** ప్లాట్ నెం. 14. **ప్లాట్ హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. ఎఫ్1, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** కారిడార్, **పడమర:** రోడ్డు. **ఎన్‌కంబ్రెన్స్‌లు: లేవు** |
| 2. | శ్రీమతి కుందనపల్లి సరిత, భర్త: శ్రీ కుందనపల్లి హరి చందర్ మరియు శ్రీ కుందనపల్లి హరిచందర్, తండ్రి: కుందనపల్లి రాములు | 02.05.2024 | రూ. 39,13,826/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల పదమూడు వేల ఎనిమిది వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) | రూ. 29,10,000/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పది వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,91,000/- (అక్షరాల రెండు లక్షల తొంభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | భౌతిక | హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న మున్సిపల్ నెం. 1-6-174/72/1/ఎ, (పిటిఐఎన్ నెం. 1090135977) గా గల 162 చ॥గ॥లలో అవిభాజ్యపు వాటా 20.25 చ॥గ॥లలోని సెకండ్ ఫ్లోర్ ఎస్2. **భూమి హద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు & 4'-6" వెడల్పు కామన్ ఓపెన్ స్పేస్, **దక్షిణం:** 20అ॥ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఇంటి నెం. 1-6-174/12/1 & 12/1ఎ & 6'-0" వెడల్పు, కామన్ ఏరియా స్పేస్ & 1-6-174/12/1 & 12/1/ఎ, **పడమర:** పొరుగువారి ఇంటి నెం. 1-6-174/బి/14 & 4'-6' వెడల్పు కామన్ ఓపెన్ స్పేస్. **ప్లాట్ హద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** కారిడార్, **పడమర:** ప్లాట్ నెం. ఎస్1. **ఎన్‌కంబ్రెన్స్‌లు: లేవు** |
| 3. | శ్రీమతి గూడపర్తి పుణ్యవతి, భర్త: శ్రీ గూడపర్తి శివకుమార్ మరియు శ్రీ గూడపర్తి శివ కుమార్, తండ్రి: గూడపర్తి శంకర్ | 02.05.2024 | రూ. 39,07,142/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఏడు వేల నూట నలభై రెండు రూపాయలు మాత్రమే) | రూ. 29,10,000/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పది వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,91,000/- (అక్షరాల రెండు లక్షల తొంభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | భౌతిక | హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న నెం. 1-6-174/72/1/ఎ గా గల 162 చ॥గ॥ గల 850 చ॥అ॥ మరియు అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥లలోని ఫస్ట్ ఫ్లోర్ ఎఫ్1. **మొదటి అంతస్థులోని ఫ్లాట్ నెం. ఎఫ్1 హద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఫ్లాట్ నెం. ఎఫ్2. **మొత్తం భూమి హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 10, **దక్షిణం:** 20అ॥ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 12, **పడమర:** ప్లాట్ నెం. 14. **ఎన్‌కంబ్రెన్స్‌లు: లేవు** |
| 4. | శ్రీమతి బోరెడ గాయత్రి, భర్త: శ్రీ బోరెడ రమేష్ కళ్యాణ్ కుమార్ మరియు శ్రీ బోరెడ రమేష్ కళ్యాణ్ కుమార్, తండ్రి: బోరెడ ఆగమయ్య రమేష్ | 02.05.2024 | రూ. 39,05,374/- (అక్షరాల ముప్పై తొమ్మిది లక్షల ఐదు వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) | రూ. 29,10,000/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పది వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,91,000/- (అక్షరాల రెండు లక్షల తొంభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | భౌతిక | హైదరాబాద్, జమీస్తాపూర్, బాపూజీ నగర్ వద్దనున్న నెం. 1-6-174/72/1/ఎ గా గల 162 చ॥గ॥ గల 850 చ॥అ॥ మరియు అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥లలోని గ్రౌండ్ ఫ్లోర్ జి1. **భూమి హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 10&9, **దక్షిణం:** 20అ॥ వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 12, **పడమర:** ప్లాట్ నెం. 14. **ప్లాట్ హద్దులు: ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** కారిడార్, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఫ్లాట్ నెం. జి2. **ఎన్‌కంబ్రెన్స్‌లు: లేవు** |

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్: (https://www.canfinhomes.com/SearchAuction.aspx) నందు ఇవ్వబడినవి, ఈ-వేలంలో పాల్గొనుటకు లింక్: www.bankeauctionwizard.com

తేది : 04.04.2025, ప్రదేశం : ఎల్‌బి నగర్ (హైదరాబాద్) — సం/- అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

# సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
శుక్రవారం, 04 ఏప్రిల్ 2025




## ప్రపంచ ఆర్టిజన్ దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల ఫెడరేషన్ సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమం

మల్కాజిగిరి (సాక్ష్యం):
నేరేడ్మెట్ ప్రపంచ ఆర్టిజం దినోత్సవం సందర్భంగా నేరేడ్మెట్ లో దివ్యంగుల సంస్థల ఫెడరేషన్ అవగాహన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి నియోజకవర్గం లోని నేరేడ్మెట్ పీహెచ్సి




లోని డాక్టర్ కె విజయనిర్మల డీవైఈఎస్ మెడికల్ ఆఫీసర్ పీహెచ్సి మల్కాజ్గిరి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమానికి స్పీకర్స్ గా పీఏఏసి సంస్థ సెక్రెటరీ లక్ష్మీ , లక్ష సాధన సంస్థ ప్రెసిడెంట్ విష్ణు ప్రియ, హెలెన్ కిల్లర్ సంస్థ స్పీచ్ తెరపిస్ట్ విమల, హెలెన్ కిల్లర్ సంస్థ ఆక్యుపేషన్ తెరపిస్ట్ యశస్విని, ఆలంబాన్ స్పెషల్ స్కూల్ సెక్రెటరీ శ్యామ్ లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమాన్ని యువార్డ్ దివ్యాంగుల సంస్థ ఫెడరేషన్ చైర్మన్ ప్రొఫెసర్ పి ఉమరా న్, వైస్ చైర్మన్ డి శ్యామల, జాయింట్ సెక్రెటరీ పి పాపారావు, జనరల్ సెక్రెటరీ టి మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ, స్టాఫ్, స్థానిక ఆశా వర్కర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయనిర్మల గారు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి వాళ్ళ ఆరోగ్యపరమైన పరిచర్య చేయడానికి ఆశా వర్కర్స్ ఎల్లప్పుడూ సంస్థగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమం ఆటిజం గురించి అవగాహన కల్పించడం తోపాటు ఇంటలెక్చువల్ చాలెంజింగ్ పిల్లలకు మద్దతు ఇవ్వడంలో ఇతర దివ్యాంగ స్కూల్స్ కి మద్దతు ఇవ్వడంలో యువర్ చేస్తున్న కృషిని అభినందించారు.

## సాయిబాబా మందిరంలో పూజలు, అన్నదానం

కోదాడ ఏప్రిల్ 3 (సాక్ష్యం)
కోదాడ మండలంలో నల్లబండగూడెం గ్రామంలోని సాయిబాబా మందిరంలో





గురువారం సందర్భంగా పూజలు, అన్నదానం నిర్వహించారు. దాత ముంగి నరేష్ రజియా కుమారులు రిచిత్ లక్కీ మత్తయ్య రామ నర్సమ్మ వీరబాబు ఉపేంద్ర సాయి గోపీ నరేందర్ కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, రంగారావు ఆదినారాయణ పూర్ణంపూజారి సాయి శర్మ, శరభేశ్వరరావు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత

కోదాడ ఏప్రిల్ 3 (సాక్ష్యం)
సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహిళా సభ ఆధ్వర్యంలో గురువారం తమ్మర



గ్రామంలోని సుందరయ్య కాలనీ లో ఇటీవల కాలంలో ఆక్సిడెంట్ కు గురి అయి అనారోగ్యంతో బాధపడుతున్న అప్పన రామారావు కు రూ.25116ల నగదు, 25 కేజీల బియ్యం పలువురు దాతల సహకారంతో బాధితునికి సూర్యాపేట జిల్లా ఆర్య వైశ్య మహిళా సభ అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి విజయలక్ష్మి పాండు అందజేశారు. వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,అవోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుకుల్ల చెన్నకేశవరావు, డోగుపర్తి హైమావతి శ్రీనివాసరావు, ఓరుగంటి స్వాతి అన్నం జయ దివ్వెల సుప్రియ డోగుపర్తి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

కోదాడ ఏప్రిల్ 3 (సాక్ష్యం)
మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ ప్రతిభ పురస్కారం – బంగారు నంది అవార్డు అందుకున్న గుండెపంగు రమేష్ ని కోదాడ కళాకారులు గురువారం సన్మానించారు. గత 20 సంవత్సరాలుగా ఇతర ప్రాంతాల్లో ఎన్నో సామాజిక సంక్షేమ కార్యక్రమాలు రక్తదాన, నేత్రదాన, ఎయిడ్స్ పై అవగాహన సదస్సులు స్వచ్ఛందంగా చేపడుతూ, అందరి మన్ననలు పొందుతూ ఉత్తమ సోషల్ వర్కర్ గా జాతీయ ప్రతిభ పురస్కారం – బంగారు నంది అవార్డును అందుకోవటం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు పంది తిరుపతయ్య. గంధం రంగయ్య, కత్తి సైదులు, తిరూప్ ఏర్పుల, మచ్చ ఉపేందర్, మీసాల నాని, ఏర్పుల సందీప్,రజిని, ఏసుపాదం పాల్గొన్నారు.



# కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతుంది బిజెపి ప్రభుత్వం

**భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి మానుకోవాలి**

**అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిది**

**మంగపేట లో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమ%శీ**

**%మంత్రి దనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి
ఏప్రిల్ 03(సాక్ష్యం న్యూస్):
కులాల మధ్య మతాల మధ్య బిజెపి ప్రభుత్వం చిచ్చు పెడుతుంది నీ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యములో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి



రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపునిచ్చారని అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఉ ఉదన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి వర్యులు సీతక్క అన్నారు కార్యకర్తల పోరాట



ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చినా ఏడాది కాలములో 53 వేల ఉ ద్యోగాలు ఇచ్చామని బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి బ్లాక్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న. నాయకులు గుడ్ల దేవేందర్. ఎర్రబెల్లి మనోజ్. చిటమట రఘు గంపల శివ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

**నూతన పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన.**

**కష్టపడే వారికి ఏలాంటి వ్యాధులు దరి చేరవు**

**హాస్టల్లు ఇల్లు లాంటివి**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 03
(సాక్ష్యం న్యూస్):
విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటూనే చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని, జిల్లాలో నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన అందించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యా బోధన చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు తమ తమ హాస్టల్ లను ఇల్లు లాగా చూసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచుకోవాలని, కష్టపడే ప్రతి వ్యక్తికి ఎలాంటి వ్యాధులు సోకవని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేస్తూ ధరుడ్యాం పెంపొందించుకోవాలని సూచించారు. గత కొద్ది నెలల క్రితం పలు కంపెనీల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యా బోధన



చేయడానికి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందని, రానున్న రోజులలో ఆశ్రమ పాఠశాలలో సైతం కంప్యూటర్ ద్వారా నూతన పరిజ్ఞానంతో విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులకు త్వరగా తిన ఇంగ్లీష్ రావడానికి కంప్యూటర్లు ఎంతగానో దోహదపడుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సైతం సులభతరంగా ఇంగ్లీష్ నేర్చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ములుగు మండలం జగ్గన్నపేట, తాడువాయి మండలంలోని ఆశ్రమ కళాశాలలకు అధికారికంగా అనుమతి వచ్చిందని, చిన్నతనం నుండే కంప్యూటర్ ధ్యానం నేర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఎంత జ్ఞానం ఉన్నప్పటికీ ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం లేని పక్షంలో అంత వృధా అవుతుందని, రానున్న రోజులలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదిమందికి సహాయం చేసేలా, మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు, ఇతరులు గౌరవించే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలకు చేరుకున్న మంత్రికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం 15 కంప్యూటర్లు కలిగి ఉన్న ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు రాజీవ్ యువ వికాసం పథకం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా సంక్షేమ అధికారి శిరీష

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 03(సాక్ష్యం న్యూస్)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం నందు స్వయం ఉపాధి పొందుట కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నది. కాగా ఇట్టి



పథకము నందు దరఖాస్తు చేసుకొను దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలులో ఉన్న విషయం దృష్ట్యా ప్రతి ఒక్క దివ్యాంగులు ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని లోన్ కొరకు దరఖాస్తు చేసుకోగలరునీ జిల్లా సంక్షేమ అధికారి శిరీష తెలిపారు. మొత్తం కేటాయించిన యూనిట్లలో దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలవుతుంది ఈ యొక్క అవకాశం ఏప్రిల్ 14 వరకు పొడగించడం జరిగినది. కావున ఆసక్తిగల ప్రతి ఒక్క దివ్యాంగులు రాజీవ్ యువ వికాసం పథకం నందు దరఖాస్తు చేసుకోగలరని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా ,శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, కే. శిరీష ఒక ప్రకటనలో తెలిపారు

# ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది

## రాజీవ్ వికాసం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 03 ,(సాక్ష్యం న్యూస్),
వ్యవసాయ భూములలో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం జిల్లాలో పురోగతిలో ఉన్న ఉపాధి హామీ పనులు, జల్ సంచెయ్ జెన్ భాగీదారి, నర్సరీలలో మొక్కల పెంపకం, త్రాగునీటి పైపుల మరమ్మత్తు పనులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, అంగన్వాడీలలో విద్యుదీకరణ తదితర అంశాలపై ఐ డి ఓ సి కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ లక్ష్యాలను సాధించినందుకు అధికారులను అభినందించారు. ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఉపాధి హామీ పథకం లక్ష్యాలను త్వరితగతిన పూర్తయ్యాలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో అన్ని వ్యవసాయ భూముల్లో ఫాం పాండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 52 వేల బోర్లు వ్యవసాయ భూముల్లో ఉన్నాయని, కనీసం 50 వేల ఫామ్ పౌండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. బోర్ ఉ న్న ప్రతి వ్యవసాయ భూమిలో కచ్చితంగా ఫాం పౌండ్ ఉ ండాలన్నారు. ఫాం పాండు నిర్మాణం ద్వారా చేపల పెంపకం, అజోల్ల పెంపకం వంటి వాటిని సాగు చేయడం ద్వారా రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. మన జిల్లాలో చేపడుతున్న ఫాం పౌండ్ త్రవ్వకాలు, మునగ సాగు వంటి వాటిని ఆదర్శంగా ఇతర జిల్లాలు తీసుకుని ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం కూలీల అందరికీ జీవనజ్యోతి, జీవన సురక్ష పథకం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరికి ఆ పథకాల ప్రయోజనాలు వివరించాలని అధికారులను ఆదేశించారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందువలన ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే పర్యవేక్షించాలనీ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులు వద్ద త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. జల్ సంచెయ్ , జెన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ స్థలాలో ఎన్ని ఇంకుడు గుంతలు త్రవ్వడానికి అవకాశం ఉందో సోమవారం లోగా నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ఉ పాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో కలిసి ఉద్దేశించిన పరిమాణంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు సమన్వయంతో చేపట్టాలన్నారు. జిల్లాలో త్రవ్విన ఇంకుడు గుంతల చుట్టూ గోరింటాకు మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ వివరాలను గ్రామ మండల మరియు జిల్లా స్థాయిలో నివేదికల సమర్పించాలని ఆదేశించారు. ఇంకుడు గుంతలు నిర్మాణాల్లో జిల్లాలోని యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడతారు వారిని ఆగస్టు 15 న 5 గురికి సన్మాన కార్యక్రమం చేయడం




జరుగుతుందనీ తెలిపారు. నిర్మాణం చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అవార్డు రావాలని అందులో మన జిల్లా అగ్రస్థానంలో నిలవడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మే 31 వ తేదీ నాటికి అన్ని వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని ఆయన తెలిపారు. స్వచ్ఛభారత్ లో భాగంగా మంజూరైనటువంటి మరుగుదొడ్ల నిర్మాణం వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని నర్సరీలో ఖాళీగా ఉన్న బ్యాగులలో మందారం, మునగ మొక్కలను పెంపకం చేపట్టాలన్నారు. మునగ సాగులో మన జిల్లా తమిళనాడును మించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పైప్ లైన్ల మరమ్మత్తుల వివరాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని, పనులు పూర్తి చేయడంలో నాణ్యత పాటించాలని, ఇంకా ఎక్కడైనా త్రాగునీటికి అవసరమైన పైప్ లైన్ ల వివరాలను అందించాలన్నారు. సోమవారంలోగా అందించాలన్నారు.ఏప్రిల్ నెల ఆఖరి లోపు అన్ని పనులను పూర్తి చేయాలని, మారుమూల ప్రాంతాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.జనవరి 26న మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులను త్వరిత చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి జాబితా తయారు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ఉ పయోగించుకొని సంపద పెరిగే విధంగా పరిశ్రమలు స్థాపించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని, దరఖాస్తులు అందుబాటులో ఉ ంచాలని, పథకం కోసం దరఖాస్తు కు వచ్చిన వారి వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించి దరఖాస్తులను పూర్తి చేయడానికి ఒక అధికారిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 14 వరకు గడువు ఉ ందనితెలిపారు.జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, అన్ని అంగన్వాడి కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు ఉ ండే విధంగా పనులను చేపట్టాలన్నారు. చేపట్టిన పనుల వివరాలను ఫోటోలు మరియు నివేదికలు సమర్పించాలని రెండు వారాల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో భాగంగా ప్రతి మండలంలో ఒకచోట స్థానిక శాసనసభ్యులచే సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలనిఅధికారులను ఆదేశించారు.పెన్షన్ దారుడు ఎవరైనా చనిపోతే వారి వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ వెంటనే పెన్షన్ దారుని భార్య కు పెన్షన్ మంజూరు అయ్యే విధంగా వితంతు పెన్షన్ లేదా 57 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్ మంజూరయ్యే విధంగా ఆన్లైన్లో అప్డేట్ చేయడం ద్వారా వెంటనే భార్యకు పెన్షన్ మంజూరు అవుతుందని కాబట్టి ఎంపీడీవోలు అప్డేషన్ కచ్చితంగా చేయాలని ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మిషన్ భగీరథ ఈఈ లు నలిని, తిరుమలేష్ ,ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, సంబంధిత అధికారులు ,తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం

చిట్యాల ఏప్రిల్ 03(సాక్ష్యం)బీ

సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రజా సంఘాల లో విరివిగా చేరాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కోరారు. చిట్యాల



మండలం ఉరుమడ్ల గ్రామంలో గురువారం నాడు రైతు, మహిళా, యువజన, వ్యవసాయ కార్మిక సంఘం, వృత్తి సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ జరిపే ఆందోళన, పోరాటాల కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా,మండల కమిటీసభ్యులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,బెలిజ మల్లయ్య,మ్రి లక్ష్మి, యాదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు ముందస్తు అరెస్ట్

చిట్యాల ఏప్రిల్ 03(సాక్ష్యం)బీ

సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని బుల్డోజర్లు వెనక్కి తీసుకోవాలని విద్యార్థి నాయకులకు పై అక్రమ కేసులు ఎత్తివేయాలని



విద్యార్థి సంఘాలు చలో సెక్రటేరియట్ పిలుపునివ్వగా చిట్యాల మండలంలోని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తు అక్రమ అరెస్టు చేసిన పోలీసులు అరెస్ట్ అయిన నాయకులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డివైఎఫ్ఐ చిట్యాల మండల అధ్యక్షులు పంది నరేష్,ఎస్ఎఫ్ఐ చిట్యాల మండలం ఉపాధ్యక్షులు గోలి సాయికిరణ్ ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన డిసిసిబి వైస్ చైర్మన్: ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి

చిట్యాల ఏప్రిల్ 03(సాక్ష్యం)బీ

చిట్యాల మండలము ఏపూరు, సుంకనపల్లి,గుండ్రంపల్లి గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిసిసిబి వైస్ చైర్మన్ ఎసి రెడ్డి దయాకర్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ సన్న బియ్యం పంపిణీ ఇప్పటివరకు రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎవరు తీసుకోలేని ఈ





నిర్ణయాన్ని తొలిసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకోవడం చాలా గొప్ప నిర్ణయం అని అన్నారు. ప్రతి పేదవాడికి అందుబాటులోకి సన్న బియ్యం రావడం చాలా మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘునాథ్ రెడ్డి మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ ఏపూర్ మాజీ ఉపసర్పంచ్ లింగస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల విజయ్ కుమార్,యాకరి లింగస్వామి, కృష్ణయ్య, రామచంద్రం బండ లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడు లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

చిట్యాల ఏప్రిల్ 03(సాక్ష్యం)బీ

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం నాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కౌడన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు నాతి వెంకటరామయ్య గౌడ్,నాతి శ్రీను గౌడ్,అంతటి సత్తయ్య గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్,నాతి శ్రీనివాస్ గౌడ్,నాతి గోపాల్ గౌడ్,నాతి స్వామి గౌడ్, నాతి విజయ్ గౌడ్ పోలగోని విజయ్ గౌడ్, అంతటి నరేష్ గౌడ్, పోలగోని శివ గౌడ్ అంతటి సురేష్ గౌడ్ యువజన సంఘం నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

**పేదలు సన్న బియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలి**

**త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం**

**ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వందే**

**ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**

**మంత్రి, డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 03(సాక్ష్యం న్యూస్):
ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గురువారం, ములుగు జిల్లాలోనిఏటూరు నాగారం, మంగపేట. కన్నయి గూడెం మండలంలలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని, ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి వెళుతున్న సమయంలో దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లోనే వరి పంట పండిందని, ఆ సమయంలో తిండి దొరకక గడక, గంజి తాగి జీవించేవారమని అన్నారు. నెహ్రు, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరిబి హఠావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలను కొనసాగిస్తుందని అన్నారు. గతంలో ఇతర దేశాల నుండి మన దేశానికి బియ్యం దిగుమతి చేసుకునే వారమని, నేడు రికార్డు స్థాయిలో పంట పండడం వలన మనమే ఇతర దేశాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు. గత పాలకులు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మహిళా గ్రూపులకు ఇచ్చిన హామీ





మేరకు వడ్డీ రూపాయలను బ్యాంకులలో జమ చేశామని వివరించారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు.
దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి సీతక్క హెచ్చరించారు. మహిళలను అన్ని రంగాల్లో ఆర్థికంగా రాణించడం కోసం బస్సు లు కొనుగోలు చేసి ఆర్టీసీ వారికి అద్దెకివ్వడం జరిగిందన్నారు. దీంతో మహిళలు ఆర్థికంగా ఆదాయాన్ని పొందడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ కలెక్టర్ దివాకర్ టి.ఎస్ తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డ బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్శించదగ్గ విషయమని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని,





ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ములుగు జిల్లాలో మంగపేట, కన్నాయిగూడెం మండలాలలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, ఏటూర్ నాగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు జగదీశ్వర్ రవీందర్ రెడ్డి, ఎం వేణుగోపాల్, ఎంపీడీవోలు రామకృష్ణ, రాజ్యలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ రానున్న ఎన్నికల్లో సత్తా చాటాలి

### కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ: మంత్రి తనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 03(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అధ్యక్షతనలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు విచ్చేసి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే పార్టీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున సన్నబియ్యాన్ని ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకున్న పార్టీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కూడా 1100 కు గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారు మన ప్రజా ప్రభుత్వంలో 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం అదేవిధంగా వరి వేస్తే ఉరే అని గతంలో అధికారంలో ఉన్న పార్టీలు చెబితే మన ప్రజా ప్రభుత్వంలో సన్నాలకు 500 రూపాయలు బోనస్ గా కూడా ఇస్తూ వరి సాగును ప్రోత్సహిస్తున్నాం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నాం, మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం మహిళలను



కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం గా పనిచేస్తున్నది మన ప్రభుత్వం గత పది ఏళ్లలో ఇవ్వని ఉద్యోగాలు ఏడాదిన్నర కాలంలోనే ప్రజా ప్రభుత్వం ఉద్యోగ నియమాకాలు ఇచ్చింది అదేవిధంగా రాజీవ్ యువ వికాసం ద్వారా వేల మంది నిరుద్యోగులకు బాసట గా నిలువబోతుంది, 200 యూనిట్ల ఉచితకాలంటే ఇస్తున్నాం గల్లీలో రోడ్లు కరెక్టుగా ఉండాలని వేలకోట్ల రూపాయలతో నూతన సీసీ రోడ్లను మంజూరు చేసాం, అభివృద్ధిలో పరుగులు పెడుతున్న ప్రజా ప్రభుత్వం రానున్న స్థానిక ఎన్నికల్లో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను కార్యకర్తలు నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్తూ వాడ వాడ నా గడపగడప నా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని కార్యకర్తలకు పిలుపునిస్తూ గ్రామాలలో ఉన్న సమస్యలను అందరూ కలిసికట్టుగా తన దృష్టికి తీసుకువచ్చిన వాటిని పరిష్కారం చేస్తానని మరొకసారి తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను రవిచందర్ గారితో పాటు అన్ని అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు , బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, తదితరులు హాజరయ్యారు

## పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాలను పొందడానికి ఆరు నెలల గడువు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 03,( సాక్ష్యం న్యూస్ ):
పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాలను తిరిగి పొందడానికి సరైన పత్రాలు చూపించి యజమానులు తమ వాహనాలను తిరిగి పొందవచ్చునని జిల్లా పోలీస్ మోటర్ వాహనాలు అధికారి ఓ సుధాకర్ రావు తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులతో సంభంధం ఉన్న 116 ద్విచక్ర వాహనాలు 10 ఇతర వాహనాలు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురంలో ఉంచడం జరిగిందని ,ఇట్టి వాహనాలకు సంబంధించి



సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను నేటి నుండి 6 నెలల లోపు పొందవచ్చునని వెల్లడించారు.
ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించి అక్కడి నుండి రుజువు పత్రాన్ని పోంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ అన్ క్లైమేడ్ వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచడమైనదని తెలిపారు. కావున ఇట్టి వాహనాల యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## చిట్యాల మండలం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

చిట్యాల ఏప్రిల్ 03(సాక్ష్యం)బీ

చిట్యాల మండలం వెలిమినేడు, ఆరెగూడెం,చిన్న కాపర్తి, బోయగుబ్బ,పిట్టంపల్లి,బొంగోని చెరువు,పెరెపల్లి, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన వెలిమినేడు సింగిల్





విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో ఏర్పాటుచేసిన ప్రతి పథకమును ఒకదాని తర్వాత ఒకటి పూర్తిచేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి పాల్పడుతుందని అన్నారు ముఖ్యంగా ఈరోజు ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి చైర్మన్ కాటం వెంకన్న, బొంతల అంజిరెడ్డి,దేశ బోయిన మల్లమ్మ,అంతటి పారిజాత నరసింహ గౌడ్, నాగంపల్లి కిషోర్, ఆవుల సుందర్ యాదవ్,సామిడి మోహన్ రెడ్డి కంద్గాటి మహేందర్ రెడ్డి కామెడీ సాయి కృష్ణ,అంతటి వెంకటేష్ గౌడ్,బూరుగు సత్తయ్య, పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం

చిట్యాల ఏప్రిల్ 03(సాక్ష్యం)బీ

చిట్యాల మండలంలో వట్టిమర్తి, వణిపాకల,ఉరుమడ్ల,నేరడ ఎలికట్టే,వేంబాయి,తాళ్ల వెల్లంల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ





కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడికి సన్న బియ్యం అందుబాటులోకి తీసుకొచ్చి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,వడ్డేపల్లి లక్ష్మయ్య,సాగర్ల నరేష్,అద్దేల లింగారెడ్డి,నరసింహ,బట్టు ఐలేష్,కొమరయ్య,ఏళ్ల వెంకటరెడ్డి, మహిపాల్ రెడ్డి,కోనేటి యాదగిరి పల్లపు బుద్ధుడు,దుబ్బాక వెంకటరెడ్డి,వర్కల గాలిబు,గుత్తా యాదగిరి రెడ్డి,ఉయ్యాల శివ,కొండ వెంకన్న,ఉయ్యాల సత్తయ్య,పెరిక శంకరయ్య,చికిలంమెట్ల సైదులు, ఆద్దెల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివాజ్ఞ సినిమా చూసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి




కోదాడ ఏప్రిల్ 3 (సాక్ష్యం)

బ్రహ్మకుమారీస్, సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ లో 4వ తేదీ శుక్రవారం శివాజ్ఞ సినిమా ఉచితంగా చూసేందుకు పట్టణ వాసులకు అవకాశం కల్పిస్తున్నట్లు బ్రహ్మకుమారీస్ స్థానిక భాధ్యులు గురువారం తెలిపారు. పట్టణ వాసులు శుక్రవారం ఈ సినిమా చూడాలని కోరారు.

## కళ్యాణ మహోత్సవానికి హాజరైన సీతక్క

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 03(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా,ఏటూరునాగారం మండలం, రామన్నగూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్– పూజిత వివాహమునకు హాజరై నూతన వధువువరులను పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు, గుడ్ల దేవేందర్.ఎర్రబెల్లి మనోజ్ . వావిలాల చిన్ని ఎల్లయ్య. గంపల శివకుమార్. మాదరి రాంబాబు రాధిక. భాగ్య జిల్లా,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రూ.859 కోట్ల రూపాయల దుర్వినియోగం

### రెండోరోజూ విచారణకు విజయకుమార్ రెడ్డి

గుంటూరు,ఏప్రిల్3(సాక్ష్యం): ఏపీ సమాచార శాఖ మాజీ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి వరుసగా రెండో రోజు ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఏసీబీ ఇచ్చిన నోటీసుల మేరకు బుధవారం గుంటూరులోని ఏసీబీ రిజనల్ కార్యాలయానికి విచారణకు వచ్చారు. దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారణ కొనసాగింది. అయితే నిన్నటి విచారణకు విజయ్‌కు మార్ రెడ్డి సహకరించలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో గురువారం మరోసారి విచారణకు పిలిచారు. ఉదయం 10:30 గంటల తర్వాత రెండో రోజు విచారణకు విజయ్ కుమార్ హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సమాచార శాఖ కమిషనర్‌గా పనిచేసి విజయ్ కుమార్ రెడ్డి.. మొత్తం రూ.859 కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రకటన రూపంలో ఖర్చు చేయగా.. వాటిలో 50 శాతం వరకు కేవలం సాక్షి పత్రిక, సాక్షి మీడియాకు మాత్రమే కేటాయించారు. అంతే కాకుండా మిగిలిన 50 శాతం కూడా అత్యధిక శాతం వైసీపీకి అనుకూలంగా పనిచేసే మీడియా సంస్థలకే కట్టబెట్టారు. ఈ కేసులోనే విజయ్‌కుమార్‌ను ఏసీబీ విచారిస్తోంది. 2019 - 24 మధ్యకాలంలో 859 కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసినట్టు- విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. అప్పటి ఐ అండ్ పీఆర్ సమాచార కమిషనర్ విజయ్ కుమార్ నోటీసులు ఇచ్చారు.ఎవరి ప్రోద్భలంతో చేశారు.. ఎందుకు చేశారు అనే దాన్ని ఏసీబీ కూపీ లాగుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి విజయ్ కుమార్‌ను కొన్ని ప్రశ్నలు అడుగగా.. ఆయన మౌనం దాల్చినట్లు తెలుస్తోంది. ఎలాంటి సమాధానం చెప్పకుండా ఉండటంతో గత ప్రభుత్వంలో సాక్షి మీడియాకు, వైసీపీ అనుకూల మీడియాకు ఇచ్చిన ప్రభుత్వ ప్రకటనల రికార్డులను కూడా ఆయన ముందు ఉంచి ప్రశ్నించారు. అయినప్పటికీ విజయ్ కుమార్ ఎలాంటి సమాధానాలు ఇవ్వనట్లు తెలుస్తోంది. దీంతో ఈరోజు మరోసారి విచారణకు రావాల్సిందిగా విజయ్ కుమార్‌కు ఏసీబీ అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఉదయం విచారణ నిమిత్తం ఏసీబీ ఆఫీసుకు వచ్చారు. ఎవరి ప్రోద్భలంతో, ఎవరు ఆదేశాల మేరకు ప్రభుత్వ ధనాన్ని దాదాదత్తం చేశారని విజయ్ కుమార్‌ను ప్రశ్నించి.. ఆయన నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేయనున్నారు. అయితే ఏసీబీ అడిగిన ప్రశ్నలకు విజయ్ కుమార్ ఎంత మేరకు సమాధానాలు ఇస్తారో వేచి చూడాలి.

## సామర్లకోట మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

### కలెక్టర్‌కు నోటీసు ఇచ్చిన 22 మంది కౌన్సిలర్లు

కాకినాడ,ఏప్రిల్3(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో పలు జడ్పీ, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, ఎంపీపీలపై అవిశ్వాస తీర్మానాలు పెడుతోన్న క్రమంలో, కాకినాడ జిల్లా సామర్లకోట మున్సిపాలిటీలో సొంత పార్టీ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సిద్ధం అయ్యారు.. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి అనుమతి కోరుతూ కలెక్టర్ కి 22 మంది వైసీపీ కౌన్సిలర్లు లేఖ రాశారు .. సామర్లకోట మున్సిపాలిటీలో మొత్తం 31 మంది కౌన్సిలర్లు ఉన్నారు.. 2021 మార్చి 10న జరిగిన ఎన్నికల్లో 29 మంది వైసీపీ, ఇద్దరు టీడీపీ కౌన్సిలర్లు గెలుపొందారు.. వైసీపీ కౌన్సిలర్ గా గెలిచి 2021 మార్చి 17న చైర్‌పర్సన్ గా అరుణ బాధ్యతలు స్వీకరించారు.. అయితే, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి సపోర్ట్ చేస్తూ టీడీపీతో సఖ్యతగా ఉంటున్నారని చైర్మన్ పై 22 మంది కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని కలెక్టర్ ను కలిశారు 22 మంది వైసీపీ కౌన్సిలర్లు.. అయితే, తనపై అవిశ్వాసం పెట్టే ప్రయత్నం చేస్తూ అవమానిస్తున్నారని ఏడ్చారు చైర్మన్ అరుణ... టీడీపీ ఎమ్మెల్యే రాజప్పతో అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్నానని అంటు-న్నారు.. మరోవైపు చైర్మన్ కు వ్యతిరేకంగా ఉన్న వైసీపీ కౌన్సిలర్లు మాత్రం ఉభయ గోదావరి జిల్లాల పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ గా ఉన్న బొత్స ను కలిసి చైర్మన్ మార్చి తీరాలని కోరారు..

## వివేకా హత్య కేసులో వేధింపులు

### సాక్షి శ్రీనివాసరెడ్డి భార్య ఆవేదన

కడప,ఏప్రిల్3(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో విచారణ జరుగుతోంది.. అయితే, విచారణ పేరుతో మా కుటుంబాన్ని వేధిస్తున్నారని అంటూ ఈ కేసులో సాక్షిగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి భార్య పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు.. కడప జిల్లా పులివెందులలో గురువారం మీడియాతో మాట్లాడిన పద్మావతి.. శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్యపై పోలీసులు మళ్లీ మా కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు.. విచారణ పేరుతో మా కుటుంబ సభ్యులను వేధిస్తున్నారు.. కేసు విషయం పోలీసులు పొద్దుటూరు, బెంగళూరులో కలిశారని తెలిపారు.. అయితే, శ్రీనివాస్ రెడ్డి ఎందుకు చనిపోయాడు అనే విషయం లెటర్‌లో రాశారు.. శ్రీనివాస్ రెడ్డి రాసిన పేరుపై విచారణ చేయకుండా తన మేనల్లుళ్లను పోలీసులు ఎంక్వయిరీ చేస్తున్నారు మండిపడ్డారు.. అయితే, శ్రీనివాస్ రెడ్డి మృతికి కారణం సీఐ శ్రీరామ్ కారణం అని ఆరోపించారు పద్మావతి.. గంగాధర్, జగదీశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వర్ రెడ్డిలను పోలీసులు ఇబ్బంది పెడుతున్నారు.. శ్రీనివాస్ రెడ్డిని మొదట్లో నిందితుడు అన్నారు.. తర్వాత అనుమానితుడు అని.. ఆ తర్వాత సాక్షి అన్నారి విమర్శించారు.. ఇలా ఒక్కొక్క సమయంలో ఒకోలా పోలీసులు వ్యవహరిస్తున్నారు.. నేను చెబితేనే నా మేనల్లుళ్లు తోట వద్దకు వెళ్లి.. నా భర్తను ఆసుపత్రికి తీసుకెళ్లారని తెలిపారు శ్రీనివాస్‌రెడ్డి భార్య పద్మావతి.

## స్థాయిని మరచి మాట్లాడుతున్న లోకేశ్

### జగన్‌పై అడ్డగోలు విమర్శలను సహించేది లేదు
### ఘాటుగా హెచ్చరించిన మాజీమంత్రి అంబటి

అమరావతి,ఏప్రిల్3(సాక్ష్యం): నారా లోకేష్ అవకాశం వచ్చినప్పుడల్లా స్థాయిని మించి మాట్లాడుతు న్నారని మంత్రి నారా లోకేష్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. వైఎస్ జగన్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.. కళ్లు నెత్తి మీదకి ఎక్కి.. వాపును బలుపు అనుకుని ఒళ్లు బలిసి లోకేష్ మాట్లాడుతున్నాడు.. లోకేష్ నీ స్థాయి ఏంటో తెలుసుకో.. 2019లో పార్టీ ఓడిపోవడానికి మీరు కూడా ఒక కారణం అని గుర్తుంచుకోండి.. తెలుగుదేశం పార్టీకి 23 సీట్లు వస్తే మీరు ఓడిపోయారు.. కూటమికి 164 సీట్లు వస్తే మీరు గెలిచారు అని వ్యాఖ్యానించారు.. అబద్ధాలు ఆడటంలో లోకేష్.. చంద్రబాబును మించిపోయాడు అని ఎద్దేవా చేశారు.. జగన్ తెచ్చిన కంపెనీలను లోకేష్ ఆయనే తెచ్చానని చెప్పుకుంటున్నాడు.. జగన్ తెచ్చిన కంపెనీలకు లోకేష్ శంకుస్థాపన చేస్తున్నాడు.. దావోస్ వెళ్లి చంద్రబాబు, లోకేష్ ఏం కంపెనీలు తెచ్చారు? అని ప్రశ్నించారు. చంద్రబాబు 52 రోజులు పాటు జైలుకి వెళ్లిన ప్రిజనరి అని లోకేష్ గుర్తుపెట్టుకోవాలని అంబటి సెటైర్లు వేశారు.. మీ సహచర మంత్రివర్గ సభ్యులు.. నీ గురించి ఏం చెప్పుకుంటున్నారో ముందు తెలుసుకోవాలన్న ఆయన.. జగన్ కి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చామని లోకేష్ చెప్తున్నాడు.. జగన్ మిర్చి యార్డుకు వచ్చినప్పుడు పోలీసులు సెక్యూరిటీని కల్పించలేదు.. జగన్ ప్రజల్లోకి వస్తే మీ సెక్యూరిటీ ఆపలేదు అది గుర్తుపెట్టుకోండి అని హెచ్చరించారు.. మద్దతు ధరతో మిర్చి ఒక బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తే నేను మీకు నమస్కారం చేస్తాను అన్నారు.. ఇక, మద్యపాన ప్రియులంతా చంద్రబాబుని తిట్టుకుంటున్నారు.. చంద్రబాబు అందించే 99 రూపాయల మద్యం తాగగానే అరగంటలో దిగిపోతుందట అని కామెంట్ చేశారు. మరోవైపు.. వక్ఫ్ బోర్డ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమైనది అందుకే మేం వ్యతిరేకించామని అంబటి రాంబాబు స్పష్టం చేశారు..



# మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా

**క్రమంగా వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు**
**ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం**
**దంపతులకు తొలిగా శాశ్వత నివాస పట్టా అందచేత**
**అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని లోకేశ్ హామీ**

గుంటూరు,ఏప్రిల్3(సాక్ష్యం): యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం, హిందూపూర్ లాగా మంగళగిరిని టిడిపి కంచుకోటగా నిర్మిస్తానని అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు.. మొదటి విడతగా మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. అయితే, తాను మొదటిసారి మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా.. మొదటి రోజు బాధపడినా మరుసటి రోజు నుంచి ప్రజల మనసులు గెలవాలని పని చెయ్యడం మొదలు పెట్టానని మంత్రి లోకేష్ వెల్లడించారు. 2024లో నన్ను గెలిపించాలని కోరా.. ఎవరూ ఊహించని



విధంగా రికార్డు మెజారిటీతో నన్ను గెలిపించారు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో దేశంలో ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తయారు చేయాలని పని చేస్తున్నాను.. మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలో అత్యంత ఆధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం.. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. మంగళగిరి చేనేతలు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో 3 వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామని అన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీ-వల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు. రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముందని మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా.. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండెపోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటు-ంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు. కాగా.. మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపారు మంత్రి లోకేష్. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేలమందికి శాశ్వత పట్టాలు అందజేయనున్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందచేసేలా లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. 12వ తేదీ వరకు నియోజకవర్గంలో మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ స్వయంగా చేపట్టనున్నారు.

# డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటు

### అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు అనుమతి
### ప్రీమియం హోటళ్ల బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు
### మీడియా నూతన అక్రిడేషన్ల నిబంధనలకు ఆమోదం
### ఎపి కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ

అమరావతి,ఏప్రిల్3(సాక్ష్యం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల్లో వివిధ జీవోల రేటిఫికేషన్‌కు కూడా ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మీడియా అక్రిడేషన్ల నూతన నిబంధనలకు ఆమోదం తెలిపింది. నాగార్జునసాగర్ ఎడమ (ఏపీఎస్ఎఫ్ఎల్) నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు- చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది. యువజన, పర్యాటక శాఖ



అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. విద్యుత్ శాఖలో రూ.710 కోట్ల రుణం కోసం హడ్కోకి ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సాగర్ ఎడమ కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.
ఏపీలో త్రీస్టార్ సహా ఇతర ప్రీమియం హోటళ్ల అభివృద్ధికి బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. కాలువపై చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా వెంపాడులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.45 కోట్ల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపింది. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును జలహారతి కార్పొరేషన్ పేరిట ప్రత్యేక వాహక ప్రాజెక్టుగా పరిగణిస్తూ ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్‌ను (ఏపీడీసీ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటె-డ్ జీవోల ర్యాటిఫికేషన్‌కు ఆమోదం తెలిపింది. జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు- చేసేందుకు ఆమోదం. జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పనకు ఆమోదం ఇచ్చింది. ఈ సమావేశంలో డిప్యూటీ- సిఎం పవన్ కళ్యాణ్, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వివిధశాఖల మంత్రులు, ప్రభుత్వ ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## కాకాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

### చర్యలు తీసుకోకుండా అడ్డుకోలేమన్న కోర్టు

అమరావతి,ఏప్రిల్3(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది.. కాకాణిపై తొందరపాటు- చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని పేర్కొంది హైకోర్టు.. కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు విచారించిన ఏపీ హైకోర్టు .. తెల్లారాయి అక్రమ రవాణాకి సహకరిచటంతో పాటు ఎస్సీ ఎస్టీ కేసును కాకాణిపై పొదలకూరు పోలీసులు నమోదు చేశారు.. అయితే, కాకాణి పిటిషన్ కు విచారణ అర్హత లేదని వాదించారు అడ్వొకట్ జనరల్.. ఎస్సీ ఎస్టీ కేసులో మొదట స్పెషల్ కోర్టు కి వెళ్యాలన్న ఏజీ.. కాకాణి నేరుగా హైకోర్టులో పిటిషన్ వేశారని.. ఆ పిటిషన్ కు విచారణ అర్హత లేదని వాదించారు.. మొదట స్పెషల్ కోర్టు రిజెక్ట్ లేదా రిటర్న్ చేస్తే మాత్రమే హైకోర్టులో పిటిషన్ వేయాలి అంటు-ంది ప్రభుత్వం.. గతంలో పలు కోర్టులు ఇచ్చిన జడ్జిమెంట్ లు ఈ సందర్భంగా ఏజీ ఉదాహరించారు..అయితే, స్పెషల్ కోర్టులకు వెళ్లకుండా నేరుగా హైకోర్టులో పిటిషన్ వేసే వెసులుబాటు- ఉందని కోర్టుకి తెలిపారు కాకాణి.. సెక్షన్ 18 కేసులో నమోదు చేశారని అది ఉంటే సెక్షన్ 14 అప్లికబుల్ కాదని కోర్టుకు తెలిపారు కాకాణి లాయర్.. ఈ కేసు విషయంలో స్పెషల్ కోర్టు పరిధి కంటే హై కోర్టుకి పరిధి, పవర్ ఎక్కువ ఉన్నాయన్న కాకాణి తరపు లాయర్ వాధించారు.. కొన్ని కేసుల్లో సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఇచ్చినట్టు- కోర్టు దృష్టికి తెచ్చారు.. పిటిషన్ విచారణ అర్హత తర్వాత మెరిట్స్ మీద విచారణ చేస్తామన్న కోర్టు.. తెల్లారాయి అక్రమ మైనింగ్ ప్రభుత్వానికి చెందిన 32 ఎకరాల్లో వేరే వ్యక్తులు చేస్తున్నారని, దానికి కాకాణికి సంబంధం లేదన్నారు.. 2016లో లీజు సమయం ముగిసిందని అప్పటి నుంచి ఇది జరుగుతున్నట్టు కోర్టు దృష్టికి తెచ్చిన లాయర్.. అయితే, అప్పటి నుంచి మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోలేదా? అని హైకోర్టు ప్రశ్నించింది.. స్థానికంగా నివసిస్తున్న వారిపై కులం పేరుతో తిట్టారనేది కేవలం ఆరోపణ మాత్రమే అని పేర్కొన్నారు.. ఇక, తదుపరి విచారణ రేపటికి వాయిదా వేసిన ఏపీ హైకోర్టు.. ఈలోపు తొందరపాటు- చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కాకాణి లాయర్ కోరగా నిరాకరించింది.

## తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం

### పుణ్యక్షేత్రాల సందర్శనకు మంచి అవకాశం
### మంగళగిరిలో ప్రారంభించిన డిప్యూటి సిఎం పవన్

అమరావతి,ఏప్రిల్3(సాక్ష్యం): తిరుపతి - పళని బస్సు సర్వీసును డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేశారు. భక్తుల అవసరాలను అర్థం చేసుకున్నాను.. అందుకే తిరుపతి-పళని బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నాం అన్నారు.. మంగళగిరి జనసేన కార్యాలయంలో తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్య అతిథిగా డిప్యూటీ- సీఎం పవన్



కల్యాణ్ హాజరుకాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వేద ఆశీర్వచనం చేశారు వేద పండితులు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మురుగన్ ఆలయాల సందర్శనలో భాగంగా పళని ఆలయానికి వెళ్లినప్పుడు కొందరు భక్తులు తిరుపతి బస్సు కావాలని విజ్ఞప్తి చేశారు.. భక్తుల విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగానే ఆమోదించారు.. తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభించటం ఆనందకరంగా ఉందన్నారు.. మురుగన్ భక్తుల కోరిక బలీయంగా ఉంది కాబట్టే అనుకున్న అర గంటలోనే శాంక్షన్ వచ్చింది.. ఇది భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.. ఎంతో కాలంగా పళని వాసులు తిరుపతి బస్సు సర్వీస్ కోసం ఎదురు చూశారు.. ఫిబ్రవరిలో నేను వెళ్లిన సమయంలో భక్తుల అవసరాలను అర్థం చేసుకుని బస్సు ఏర్పాటు- చేశాం అన్నారు.. కొత్త సర్వీస్ తో ప్రయాణ సమయం తగ్గుతుంది.. ఈ బస్సుతో సమీప ఆలయాలు కూడా సందర్శించవచ్చు.. ఈ బస్సు వల్ల రెండు ప్రాంతాల భక్తులకు ఉపయోగకరంగా ఉంటు-ంది.. బస్సు సర్వీస్ కు తోడ్పడిన సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్..ధన్యవాదాలు తెలిపారు

# మద్యం కుంభకోణం కేసు

### వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ
### ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం

అమరావతి,ఏప్రిల్3(సాక్ష్యం): మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై గతేదాడి సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కేసులో తన పేరు చేర్చి ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో హైకోర్టును ఎంపీ మిథున్ రెడ్డి ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అనుబంధ పిటిషన్ సైతం వేశారు. అయితే దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. ఈ మేరకు మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టి వేస్తూ తీర్పు వెలువరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు అన్ని ప్రభుత్వ శాఖలూ విధ్వంసం అయిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో ఎక్సైజ్ శాఖలోనూ అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేపట్టింది. ఇష్టం వచ్చిన వారికి టెండర్లు కేటాయించింది. అలాగే వైసీపీ నేతలే మద్యం తయారు చేసి షాపులకు తరలించి వేల కోట్లు- గడించారని పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. మద్యం దుకాణాల్లో ఆన్ లైన్ నగదు చెల్లింపులు చేయకుండా నేరుగా డబ్బులు తీసుకుని ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారని, మద్యం సరఫరాలోనూ అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిపై కేసు నమోదైంది. అయితే విచారణ సందర్భంగా వాసుదేవరెడ్డి ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు- తెలుస్తోంది. ఈ భయంతోనే వైసీపీ ఎంపీ హైకోర్టును ఆశ్రయించారు. ఎంపీ మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మార్చి 23న వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, మిథున్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పిటిషనర్ తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతికి శస్త్రచికిత్స జరిగిందని, ఆయన్ను చూసేందుకు వచ్చినప్పుడు పిటిషనర్‌ను సీఐడీ అధికారులు అరెస్టు చేసే ప్రమాదం ఉందని నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. అయితే ఈ కేసులో పిటిషనర్‌ను నిందితుడిగానే చేర్చలేదని, ఆయనకు ఎలాంటి నోటీ-సు ఇవ్వలేదని, విచారణకు హాజరుకావాలని ఆదేశించలేదని సిద్ధార్థ లూథ్రా వెల్లడించారు. ఎఫ్ఐఆర్‌లో ఎంపీ పేరు లేదని, అపరిపక్వ దశలో ఉన్న కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రత్యేక అధికారిగా ఉన్న సత్యప్రసాద్ ఇచ్చిన 164 స్టేట్‌మెంట్ ఆధారంగా మిథున్‌రెడ్డిని మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా చేర్చబోతున్నారని వచ్చిన మీడియా కథనాలు ఆధారంగా బెయిల్ కోరారని పేర్కొన్నారు. అలా ముందస్తు బెయిల్ కోరడానికి వీల్లేదని లూథ్రా స్పష్టం చేశారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు.. పిటిషనర్‌ను ఏప్రిల్ 3 వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేశారు. అలాగే తీర్పును ఏప్రిల్ 3కి వాయిదా వేశారు. ఈ మేరకు తాజాగా నేడు తీర్పు వెలువరించారు.



## నీటి ఎద్దడి జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలి: పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 03,( సాక్ష్యం న్యూస్ )
పినపాక మండలంలో నీటి ఎద్దడి జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు .గురువారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో మండల



అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పినపాక మండలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఏప్రిల్, మే, రెండు నెలలు అధిక ఉష్ణోగ్రత ఏర్పడి నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉంటుంది కనుక అధికారులు అప్రమత్తమై నీటి ఎద్దడి రాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఏ ఒక్క అధికారి అయిన బాధ్యత రైతంగా ప్రవర్తించకపోతే సహించేది లేదనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎంపీడీవో శర్మ డీఈ గ్రీడ్ మహేందర్ రెడ్డి , ఏడి అగ్రికల్చర్ తాతారావు , తహసిల్దార్ నరేష్ , ఏ ఈ , ఈ ఎల్ ఈ , , పినపాక మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, తదితరులు, పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి..

### ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 03,( సాక్ష్యం న్యూస్),
శ్రీ రామనవమి పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6, 7 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు,కళ్యాణ మంటపం,సెక్టార్లు మరియు లడ్డూ,తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక క్యూ ఆర్ కోడ్ ను, ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. హెచ్ టి టి పి ఎస్ భద్రాచలం. నెట్ ఎల్ ఐ ఎఫ్ వై . ఏ పి పిఆన్లైన్ లింకు ద్వారా నవమి , పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా సుమారుగా 2000 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు.అదే విధంగా ఆ రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మద్యం మత్తులో భర్తను హతమార్చిన భార్య.

ములుగు ప్రతినిధి ఏప్రిల్ 03(సాక్ష్యం న్యూస్):
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోని రొయ్యూరు గ్రామానికి చెందిన మండపు సమ్మయ్య ను భార్య స్వప్న మద్యం మత్తులో భర్తను హత్య చేసింది. వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరిగింది. భార్య భర్తలు ప్రతిరోజూ నిత్యం మద్యానికి బానిసై తరచూ గొడవ పడుతూ ఉండేవారూ మద్యానికి మత్తు పదార్థాలకు బానిసలై క్షణకావేశంలో. మత్తులో ఉండి వారు ఏం చేస్తున్నారో వారికి తెలియని పరిస్థితి చోటు చేసుకుంటుంది. ఏజెన్సీ గ్రామీణ ప్రాంత ప్రజలు యువత చెడు అలవాట్లకు మద్యానికి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బంగారు భవిష్యత్తును తమ చేతులారా నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు. గుడుంబా మహమ్మారిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మత్తు పదార్థాలు గుడుంబా విక్రయించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఏప్రిల్.03 సాక్ష్యం న్యూస్
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను



ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిదిగా పాల్గొని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ, ఇతర అధికారులతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని ప్రశంసించారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి బి. నరసింహస్వామి, మైనారిటీ, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారులు బి.శ్రీనివాస రావు, శ్రీనివాస్, బి.సి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు

బోయిన్ పల్లి ఏప్రిల్ 3 (సాక్ష్యం న్యూస్)
మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిది ద్వార వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న పలు డివిజన్ల వారికి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి. అల్వాల్ డివిజన్లో ఆరుగురు లబ్ధిదారులు, వెంకటాపురం డివిజన్లో అయిదు మంది లబ్ధిదారులు, మౌలాలి డివిజన్లో ఇద్దరు లబ్ధిదారులు, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లో ఇద్దరు లబ్ధిదారులు, మల్కాజిగిరి డివిజన్లో నలుగురు లబ్ధిదారులకు, మొత్తం ఏడు లక్షల నలభై నాలుగు వేల రూపాయల విలువగల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, రావుల అంజయ్య మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, జె.ఏ.సి. వెంకన్న, అనిల్ కిషోర్ అమీనుద్దీన్, రాము యాదవ్, వాసగొని శ్రీనివాస్ గౌడ్, యాదగిరిగౌడ్, ఊష, విజయ్ శేఖర్, సంతోష్ నాయుడు, వంశీ, ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యం: జిఎం

### ఘనంగా పీకే ఓసి ఉద్యోగుల అభినందన సభ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఏప్రిల్ 03 ,(సాక్ష్యం న్యూస్ ):
మణుగూరు ప్రకాశం ఖని ఉద్యోగుల అభినందన సభ పీకే ఓసి న్యూ సైట్ కార్యాలయంలో గురువారం ఏరియా జనరల్ మేనేజర్ రామచందర్ ఆధ్వర్యంలో




ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి మన లక్ష్యమన్నారు.నాలుగేళ్ల నుండి సింగరేణి కంపెనీ లెవల్ లో బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు అందుకుంటు వస్తున్నదన్నారు. ఈ ఏడాది కూడా పీకే ఓసి ఒకవైపు ఉత్పత్తిలో, మరో వైపు యాంత్రిక సామర్థ్య వినియోగంలో మొదటి స్థానంలో ఉండడంతో మరోసారి అవార్డును ఖాయం చేసుకున్న దని తెలిపారు. పీకే ఓ సి ప్రాజెక్టు ఆఫీసర్ లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో వరుస గా నాలుగు ఏండ్లు గా బెస్ట్ పర్ఫామెన్స్. 2020-21 ,2021-22,2022-23,2023-24, ఆర్థిక సంవత్సరాల లో ప్రతి సింగరేణి డే డిసెంబర్ 23 న యాంత్రిక సామర్థ్య వినియోగం లో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును పీకే ఓసి 2 అందుకుందన్నారు. ఈ ఏడాది కూడా 2024-25 ఆర్థిక సంవత్సరం లో మరోసారి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును అందుకోనుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేత.. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రకాశం ఖని ఉద్యోగులకు ప్రతి సెక్షన్ వారిగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు ఇచ్చారు. వీరితోపాటు ఏడాదిలో ఓవరాల్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చిన ఉద్యోగులకు బహుమతులతో పాటు, స్వీట్స్, ప్రశంస పత్రాలను అందజేశారు. ఉద్యోగులతో చర్చించే సమయంలో సంస్థ ప్రయోజనం కోసం ఉత్తమ సలహాలు ఇచ్చిన ఇద్దరికీ స్పెషల్ గిఫ్ట్ కూడా అందజేశారు. సింగరేణి సి అండ్ ఎండి బలరాం సార్ మాటలు స్ఫూర్తినిచ్చాయి ప్రాజెక్ట్ అధికారి లక్ష్మీపతి గౌడ్.. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సి అండ్ ఎండి బలరాం మాటలు ఎంతో స్ఫూర్తినిచ్చాయన్నారు.దీని ఫలితమే పీకే ఓసి కంపెనీ లెవల్ లో బెస్ట్ పర్ఫామెన్స్ ఇస్తున్నదన్నారు. ప్రతి వీడియో కాన్ఫరెన్స్ లో బలరాం కోల్ ఇండియా తో పోల్చుకుంటే మన బొగ్గు అమ్మకం ధర ఎక్కువగా ఉందన్నారు. మన వినియోగదారులను కాపాడుకోవాలంటే అమ్మకం ధర కూడా తగ్గించాల్సిన పరిస్థితికి చేరుకున్నామన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం మారాల్సిన అవసరం ఉందని చెప్తుంటారు. దీంట్లో భాగంగానే ఉత్పత్తి వ్యయం తగ్గించాలని పదేపదే చెప్పారు. దీనికి ప్రత్యేకంగా ఏమి చేయాల్సిన అవసరం లేదు కేవలం ఎనిమిది గంటల సమయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటే మనం లాభాల్లో కొనసాగుతామని స్పష్టం చేశారు.
ఇదే విషయాన్ని నిత్యం ఉద్యోగులతో చర్చిస్తూ వారికి దిశ నిర్దేశం చేస్తూ వచ్చానని పేర్కొన్నారు.గత వార్షిక సంవత్సరంలో మణుగూరులో ఎక్కువ వర్షాలు పడడం , యంత్రాల సమస్య లతో ఉత్పత్తిలో కొంత వెనుకబడడం జరిగింది. ఈసారి మనం 100 శాతం చేరుకుంటామా లేదా అనుమానం ఉండగా, ఎండి గారు మణుగూరు ఎప్పుడు వెనుకబడడం చూడలేదని ఈసారి కూడా చూడబోమని తెలిపారని పేర్కొన్నారు. చివరి మూడు నెలలు నిరంతర కృషితో మన మణుగూరు 100 శాతం ఉత్పత్తి సాధించిందని తెలిపారు. ఈ ఏడాది 115 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని ఇచ్చారు దాన్ని కూడా ఉద్యోగుల కృషితో సాధిస్తామని ధీమ వ్యక్తం చేశారు. అయితే తన రికార్డును తానే తిరిగి రాసే ఏకైక గని పీకే ఓసి స్పష్టం చేశారు. ఒకరోజులో 1,04,000 క్యూబిక్ మీటర్ల ఓబి తీస్తే అద్భుతం అనుకుంటే తర్వాత మరోసారి 1, 05,805 క్యూబిక్ మీటర్ల ఓబి తీసి పీకే ఓసీ సరికొత్త రికార్డు సృష్టించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇది ఒరవడి మున్ముందు కొనసాగాలని ఆకాంక్షించారు. ఆనందంతో ఉద్యోగులతో కలిసి నృత్యం చేసిన జిఎం .. పీకే ఓ సి వరుసగా నాలుగు సంవత్సరాలు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకొని మరోసారి బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చినందుకు సంతోషంగా ఉందని తమ ఆనందం వ్యక్తం చేశారు జిఎం. ఈ క్రమంలో ఈ సంతోషాన్ని ధూంధాం గా చేసుకోవాలని కార్మికులకు తెలపగా వెంటనే స్టేజి మీదికి వచ్చిన ఉద్యోగులు జిఎంతో కలిసి చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐ ఎన్ టియుసి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు, సిఎంఓఐ బ్రాంచ్ అధ్యక్షులు కే.కృష్ణమూర్తి, ఏరియా సివిల్ ఏజీఎం డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ వీరభద్రుడు, పి కే ఓ సి ఆపరేషనల్ మేనేజర్ సురేష్ కుమార్ , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట్ రామారావు, ఎస్ ఓ టు జిఎం డి. శ్యాంసుందర్, డీజీఎం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. అనురాధ, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ కుమార్ స్వామి, ఐ ఎన్ టియూసి పిట్ సెక్రెటరీ మల్లికార్జున రావు, ఇతర అధికారులు, పికేఓసి ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ చేర్మెన్ పదవి మాదిగ సామాజిక వర్గానికి కేటాఇంచాలి

నారాయణఖేడ్ ఏప్రిల్ 3( సాక్ష్యం న్యూస్ )
సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్,నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగ సామాజిక వర్గానికే కేటాయించాలని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో గడచిన అనేక సంవత్సరాలుగా ఉన్నత స్థాయి కుల సముదాయాలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా నియమించి,మాదిగ సామాజిక వర్గానికి విస్మరించారని మండిపడ్డారు.నామినేటెడ్ పోస్టులతో మొదలుకొని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వరకు మాదిగ సామాజిక వర్గానికి చోటు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాదిగ సామాజిక వర్గానికి అనాది కాలం నుంచి ఓట్ల కొరకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు కానీ,మాదిగ సామాజిక వర్గ సభ్యులకు ఎటువంటి పదవులు కల్పించే ప్రయత్నం గత ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్,అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్న మాదిగ సామాజిక వర్గానికి పట్టించుకునే పాపాన పోలేదని



మండిపడ్డారు.ఇప్పటికైనా మాదిగలకు ఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగలకు నియుక్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.లేనియెడల 20వేల డప్పులతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ విషయంపై చొరవ తీసుకోకా ఆశ మాసిగా వదిలేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం సత్తా చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యాయులు అంజయ్య,ఎర్రోళ్ల.మొగులయ్య,ఎర్రోళ్ల.చిన్న సాయిలు,మేత్రి సాయిలు,ఎర్రోళ్ల జైపాల్,ఎర్రోళ్ల.డేవిడ్,ఘనపూర్ మేత్రి.సాయిలు,ఎర్రోళ్ల.రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం అందరికీ చేరాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి జక్కుల అనితా




చుడుతున్న సందర్భంగా లిజనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు జనగామ పట్టణలోని 17వ వార్డు లోని రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ చేసిన లి17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనితా వేణుమాధవ్ గారు. వేణుమాధవ్ గురువారం రోజునమాట్లాడుతుతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుంది అని దానిని జీర్ణించుకోలేని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం మీద తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.
భారతదేశంలోనే రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు.పెద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలివి స్వీట్లు పంపిణీ చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షులు యండి కమాలుద్దీన్, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ బెజాడి కేశవులు , లగిశెట్టి శంకర్ లింగం , కడకంచి రాజు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు మచ్చ సందీప్ , కందుల చంద్రకళ , కెమిడి స్వప్న , కూరపాటి మాధవి , సులెఘం రాణి , బోనగిరి అండాలు , జంగిటి జయమ్మ , బాల నర్సమ్మ , మోటే రజిత , క్షిరాసాగర్ నర్సోజి తో పాటు డీలర్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ లో ఆస్తులు కోల్పోతున్న భూ నిర్వాసితులతో సమవేషం నిర్వహించిన అధికారులు

కంటోన్మెంట్ ఏప్రిల్ 3 (సాక్ష్యం న్యూస్):
రాజీవ్ రహదారి పై ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకూ నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ భూ సేకరణ, పునరావాస, పునరుపాధి కల్పనకై తిరుమలగిరి టీచర్స్ కాలనీ, కమ్యూనిటి సెంటర్ లో ఆస్తులు కోల్పోతున్న బాధితులతో ప్రభుత్వ అధికారులు నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. హైదరాబాద్ నగరం విస్తరిస్తుందని, వాహనాలు పెరిగిపోతున్నాయని ఈ నేపథ్యంలో రోడ్ల విస్తరణ అనివార్యమని ఎమ్మెల్యే అన్నారు. అయితే ఈ అభివృద్ధి కార్యక్రమాల వలన సామాన్యులు నష్టపోకుండా చూస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. స్వార్ధపూరిత ఆలోచనతో కొంత మంది అనుమానాలు సృష్టిస్తున్నారని వారి మాటలు నమ్మి ఆందోళనలో పడవద్దని ఎమ్మెల్యే స్పష్టత ఇచ్చారు. ఈ కారిడార్ లో భూములు కోల్పోతున్న వారికి మార్కెట్ రేటు కన్నా అధికంగా సంతృప్తి కరంగా పరిహారం ఇప్పించే బాధ్యత తనదని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. గ్రామసభలో పాల్గొన్న వారు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు డిఆర్ఓ వెంకటాచారి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (ల్యాండ్ ఆక్విజేషన్) అపర్ణ, ఓఎస్డి మనోహర్, తహసీల్దార్ అశోక్, హెచ్ఎండిఏ డిఈఈ సత్యప్రసాద్, ఏసిపి రమేష్ , కంటోన్మెంట్ అధికారులు, కాలనీ ప్రతినిధులు, ఎలివేటెడ్ కారిడార్ భూనిర్వాసితులు పాల్గొన్నారు.




## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

అల్వాల్ సర్కిల్ ఏప్రిల్ 3 (సాక్ష్యం న్యూస్)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ



కార్యక్రమాన్ని వెంకటాపురం 135 డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో 134 డివిజన్ కార్పొరేటర్ విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, 135 వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సన్న బియ్యం అందరికీ చేరాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్ :
తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు జనగామ జిల్లా తరిగేపుల మండల్ సోలిపురం గ్రామం లో రేషన్ షాప్ కి సన్న బియ్యం పంపిణీ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ గారు.సోలిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురువారం రోజున దండెం ప్రకాశం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక ధరల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుంది అని దానిని జీర్ణించుకోలేని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం మీద తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.భారతదేశంలోనే రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు.పెద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సోలిపురం గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు నందర పోయిన ఐలయ్య గాదెపాక శ్రీనివాసు తుమ్మల రమేష్ ఎర్ర లక్ష్మి బండి రమ్య మాజీ సర్పంచ్ చెవిటి బాల్ నర్స్ ఉప సర్పంచ్ పల్లె నర్సింలు గాదపాక క్రాంతి దండెం రాజు దండెం సందీప్ డీలర్ బి నర్సమ్మ తదితరులుపాల్గొన్నారు.

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలన

హైదరాబాద్,ఏప్రిల్3(సాక్ష్యం): హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్ రంగనాథ్ దృష్టి పెట్టారు. గాజులరామారం క్వారీపై కొంతమంది హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్వారీ లీజు ముగిసినా.. స్థలాన్ని ఖాళీ చేయకుండా కొంతమంది కబ్జాకు ప్రయత్నిస్తున్నారని వచ్చిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో విచారించారు. దీని పక్కనే కబ్జాలో ఉన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థలాలను కూడా పరిశీలించారు. 400 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి మండలం నల్లగండల చెరువునాలాలో పోసిన మట్టిని తొలగించాలని వెర్టెక్స్ నిర్మాణ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా గోపన్నపల్లిలో మేల్లకుంట, పుప్పాల గూడలోని మామసాని కుంటలు కబ్జాకు గురయ్యాయని కంప్లైయింట్ రావడంతో వాటిని కూడా పరిశీలించారు..

## మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
ఏప్రిల్.03 సాక్ష్యం న్యూస్

దంతాలపల్లి, చిన్నగూడురు మండలాలలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా ఆన్లైన్లో, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తు



వివరాలను పరిశీలించారు. విద్యార్థులకు కావాల్సిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దంతాలపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. అదేవిధంగా దంతాలపల్లి, చిన్నగూడురు మండలాలలోని బీరిశెట్టిగూడెం, జయ్యారంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. రేషన్ దుకాణం ద్వారా పంపిణీ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో మండల ప్రజా పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, పౌరసరఫరాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపూడి లో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 సాక్ష్యం న్యూస్:
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోనిగుండెపుడి గ్రామంలో స్థానిక మండపం సెంటర్ లో గ్రామ సమస్యల మీద స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విప్



డాక్టర్ రామచంద్రనాయక్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది తదన అనంతరం విలేకరుల సమావేశంలో పాల్గొని మధు సమస్యలు ఒక్కొక్కటిగా వివరించారు గ్రామంలో మంచినీటి ఎద్దటి సమస్య తీవ్రంగా ఉందని వివరించారు ఈ సమస్యకి శాశ్వత పరిష్కారం మినరల్ వాటర్ ప్లాంట్, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,,3,4 వా వార్డులలో వాటర్ సమస్య తీవ్రంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు,అదేవిధంగా పశువైద్య షాలను నిర్మించాలని డిమాండ్ చేశారు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం నిధుల కింద వచ్చినటువంటి గుండెపుడి నుండి సుబ్లేడ్ వెళ్లే రోడ్డును పూర్తి చేయాలని తెలియజేశారు, మిషన్ భగీరథ పైప్ లైన్ ను సపరేట్ వేయాలని, పైపు లైనులు సపరేట్ లేకపోవడం వల్ల ఎస్సీ కాలనీ,ఎస్టీ కాలనీలకు తీవ్రమైన మంచినీటియోద్దడీ సమస్య ఏర్పడిందని వివరించారు, గ్రామంలో ఉపాధి పనులు పెండింగ్ బిల్లును విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కొత్త జాబ్స్ ఇవ్వాలని, రోజుకు 350 రూపాయలు వేతనంగా ఇవ్వాలని వివరించారు మరిపెడ నుండి బోనహన్పురం వెళ్లే మెయిన్ రోడ్డు ను, డబల్ రోడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు, అదేవిధంగా నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని త్వరగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఇట్టి సమస్యలు పరిష్కరించలేని ఎడల దశల వారీగా ఉద్యమం చేస్తారని వారు వివరించారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కామ్రేడ్ అల్లు శ్రీనివాస్ రెడ్డి, బయ్య సురేష్ %ంన% ఇమాంసబ్, వడ్లకొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ మాసంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

### జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత,దళితబహుజన నాయకుడు ఉపేందర్ మాదిగ

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 03 తొర్రూరు ప్రతినిధి:
ఏప్రిల్ మాసంలో 5,11,14తారీకులలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత దళిత బహుజన నాయకుడు రాయిశెట్టి ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5న మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్,11న మహాత్మ జ్యోతిబాపూలే,14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బీ ఆర్ అంబేద్కర్ ముగ్గురు మహనీయుల జయంతులు ఏప్రిల్ మాసంలో రావడం వలన ఈ నెలను మహనీయుల జాతరగా నేటి యువత విద్యార్థి యువ కిశోరాలకు మహనీయుల యొక్క త్యాగాలు వారి యొక్క సేవలు ఆశయాలు



తెలియజేయాలని వారి యొక్క జయంతి వేడుకలను ఒక పండుగ వాతావరణం లో ఊరువాడ గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలిపారు. అంతే కాకుండా జయంతి వేడుకలలో మహనీయుల యొక్క ఆశయాలను సిద్ధాంతాలను యువత ముందుకు తీసుకపోయి వారి యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమాలలో అధికారులు ఉద్యోగులు విద్యార్థి నాయకులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాల నాయకులు దళిత బహుజన నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.

## సమ సమాజ నిర్మాణములో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లదే ప్రధానమైన పాత్ర

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా లో తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డికి చెందిన ఎన్ఎస్ఎస్ విభాగాలు 2,3 మరియు 4ల ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కలభాగూర్, చింతలపల్లి మరియు అంగడిపేటలలో వారం రోజుల పాటు జరుగుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరాలు




ఈరోజుతో ముగుస్తున్నాయని ఈ శీతాకాల శిబిరాలలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ మాట్లాడుతూ తార కళాశాల ఆధ్వర్యంలో సమర్థవంతంగా దత్తత గ్రామాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ కార్యక్రమాలను నిర్వహించి, గ్రామీణుల మన్ననలను పొందడమే కాక వివిధ అంశాలపై వారిలో అవగాహన కల్పించడం చాలా సంతోషకరమని తెలిపినారు దేశ నిర్మాణములో యువతరానిదే ప్రధానమైన పాత్రని, అందులో ప్రధానంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా ఆధునిక సమసమాజ నిర్మాణం జరగడానికి అవకాశం ఉందని, కుల మత లింగ బేధాలు లేకుండా వాలంటీర్లు సామాజిక సేవలో పాల్గొని ప్రజలలో వివిధ అంశాలపై అవగాహన కల్పించడము అభినందనీయమన్నారు. సామాజిక రుగ్మతలైన బాల్య వివాహాలు అంటరానితనము, మూఢాచారాలు మద్యపానము ధూమపాన%శీ% వంటి సామాజిక రుగ్మతలపై ప్రజలలో ర్యాలీలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడము అభినందనీయమన్నారు.
భారతదేశంలో జాతీయ సమైక్యత శిబిరాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణ రాష్ట్రము తరపున పాల్గొని వివిధ విభాగాలలో ప్రథమ స్థాయిలో నిలుస్తూ ఉండడం తెలంగాణ రాష్ట్రానికి, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి గర్వకారణమన్నారు.
ప్రధానంగా తార కళాశాలకు చెందిన వాలంటీర్లు జాతీయ రాష్ట్ర కార్యక్రమాలలో పాల్గొని రాష్ట్రానికి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి పేరు తీసుకొని రావడము అభినందనీయమనిదీనికి కారకులైన కళాశాల ప్రిన్సిపల్ రత్న ప్రసాద్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారుల కృషి అభినందనీయమని తెలిపినారు. ఈ ప్రత్యేక శీతాకాల శిబిరాలలొ వాలంటీర్లలో మూర్తిమత్వ వికాసాన్ని పెంపొందించడానికి సైబర్ నేరాలు,
డ్రగ్ అబ్యూస ట్రాఫిక్ నిబంధనలస్వచ్ఛత ఈ సేవ, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం వంటి వాటిపై సంబంధిత అధికారులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం మరియు దత్తత గ్రామాలలో ఎమ్మెన్నార్ డెంటల్ కళాశాల, జిల్లా వైద్య శాఖ సహకారముతో పాఠశాల విద్యార్థులకు, గ్రామీణులకు ఉచిత డెంటల్ మరియు వైద్య శిబిరాలద్వారా ఉచిత వైద్య సదుపాయాలను కల్పించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.
అనంతరం చింతలపల్లి లోని బాలికల శీతాకాల శిబిరంలో బాలికలు ప్రదర్శించిన వివిధ నృత్య ప్రదర్శనల పట్ల వివిధ అంశాలలో ప్రత్యేక నైపుణ్యాలను సంపాదించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది
నేడున్నటువంటి సామాజిక రుగ్మతలను తొలగించే బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా మీ పైన ఉందని మీరు సక్రమంగా వివిధ అంశాలపై గ్రామీణ ప్రాంతాలలోకార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తే సమ సమాజ నిర్మాణంసాధ్యమవుతుందని వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగించినారు
అనంతరము ఈ ఏడు రోజులపాటు జరిగిన వివిధ కార్యక్రమాలు వాటి వివరాలు వాలంటీర్ల అనుభవాలను వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.
తారా కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక శీతాకాల శిబిరాలు విజయవంతము కావడం పట్ల దీనివల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం కు మంచి పేరును తీసుకొని రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్ ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ వాణి డాక్టర్ సదయ కుమార్ కళాశాల అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య నేటి యువతకు ఆదర్శం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లాలోఎన్ఎస్ఎస్ విభాగాల





ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ రెడ్డి తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట తొలి పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని డి ఓ డి డి కొమురయ్య అతడి ఆశయాలను సాధించడంలో యువత ముందు ఉండాలని తెలిపినారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నైజాం సర్కారుకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాడిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అన్నారు.
భూమి కోసం భుక్తి కోసంపేద ప్రజలవిముక్తి కోసం ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు. నేటి సమాజానికి దొడ్డి కొమురయ్య పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
తొలి మరియు తెలంగాణ ఉద్యమాలకు ఆయననే స్ఫూర్తి అని తెలిపినారు. ఏడవ నిజాం పరిపాలనలో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పుడు దానికి ఎదురొడి నిలబడి పోరాడిన మహా యోధుడు దొడ్డి కొమరయ్య అని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగ మీరు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించుటకు సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని అప్పుడే నవభారత నిర్మాణము సాధ్యమవుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేఎస్ఎస్ పద్మ ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కామరాజ్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ సదయకుమార్ డాక్టర్ వాణి అధ్యాపకులు దేవేందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహా ప్రతిష్టాపన భూమి పూజ

### జనం మదిలో పదిలం దొడ్డి కొమరయ్య

### దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో యాదవులు ఉద్యమించాలి

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 03 దంతాలపల్లి ప్రతినిధి
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,నైజాం తూటాలకు నేల రాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహా ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ కే.చంద్ర రాజేశ్వర్ రావు, ఎంపీడీవో వివేక్ రామ్, ఎస్సై పిల్లల రాజు హాజరై దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం దొడ్డి కొమరయ్య విగ్రహం ఏర్పాటు చేసే దిశగా సాగుతున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య జయంతి పురస్కరించుకొని, దొడ్డి కొమరయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం దొరలకు వ్యతిరేకంగా, రజాకారులతో విరోచితంగా పోరాడి, భూమికోసం భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం తుపాకీ తూటాలకు నేలకొరిగిన ధృవతార దొడ్డి కొమరయ్య యాదవ్ అని అన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు ఊడుగుల ఐలేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు శ్రీకృష్ణుని వారసత్వం పునికి పుచ్చుకొని,దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో యాదవులంతా ఐక్య ఉద్యమాలు చేయాలని, యాదవుల తరతరాల చరిత్రను యాదవ సమాజం గుర్తుచేసుకొని రాబోయే రోజుల్లో యాదవులు సామాజిక, రాజకీయ స్థితిగతులను ఎదుర్కొంటూ ఒక బలమైన సామాజిక,రాజకీయ శక్తిగా ఎదగాలని, యాదవులను ఏకతాటి మీదికి తెచ్చి సామాజిక,రాజకీయం వైపు అడుగులేసే విధంగా కార్యచరణతో రాష్ట్రంలో ఉన్న యాదవులందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు చేయడానికి నా వంతు నేను ప్రయత్నం చేస్తానని, అందుకు రాష్ట్రంలో ఉన్న యాదవులందరూ సహకరిస్తు,మన జాతి సామాజిక, రాజకీయ అభివృద్ధికోసం మీ వంతు సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అప్సర పాషా, దొడ్డి కొమరయ్య విగ్రహా ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సురేష్ యాదవ్, గౌరవాధ్యక్షులు ఊడుగుల లింగయ్య యాదవ్, ఉపాధ్యక్షులు గుండాల ఐలయ్య యాదవ్, బొల్లు వీరన్న యాదవ్, మంగి రామ్మూర్తి యాదవ్, కొండ వెంకన్న యాదవ్, జటంగి బుచ్చయ్య యాదవ్, మంగి సంపత్ యాదవ్, వల్లపు కృష్ణ యాదవ్ తో పాటు మండలంలోని యాదవ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు రాజు కావాలంటే వరి వదిలి.. ఆయిల్ పామ్ సాగు చేపట్టాలి..

### తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి జనగామ ఆయిల్ పామ్ నర్సరీని గురువారం విజిట్ చేసారు.ఈ సందర్భంగా చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్



ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మించడం జరుగుతుంద న్నారు.ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ లో నూనె ఉత్పత్తి చేయడమే కాదు.. రిఫైనరీని పెట్టి ఫైనల్ ప్రొడక్ట్ను ఇక్కడ నుంచే నేరుగా మార్కెట్లోకి పంపడం జరుగుతుందన్నారు. జనగామకు దగ్గర వున్న ఆయిల్ ఫాం నర్సరీ ని చైర్మన్ రాఘవరెడ్డి అధికారుతో కలిసి సందర్శించారు. నర్సరీ మొక్కలను పరిశీంచారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తరణ పెంచాలని సూచించారు.పామాయిల్ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కార్పోరేషన్ ఎప్పటికపుడు అందుబాటులో వుండి రైతుల సమస్యలు, అనుమానాలను తొలగిస్తా మన్నారు. అందుకు అధికారులు ఫీల్డ్ లో నిరంతరం వుండి రైతులతో మెరుగైన సంబంధాలు ఎర్పర్చుకోవాలని అధికారులకు సూచించారు.

## ఎస్ఎ రెండు పరీక్షా పత్రాలు పంపిణీ

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సదాశివపేట మండలంలోని అన్ని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఈనెల 9 నుంచి 17 వ తేదీ వరకు




జరుగు సమ్మెటివ్ అసెస్మెంట్ (ఎస్.ఎ)-2 పరీక్షా పత్రాలు సదాశివపేట మండల వనరుల కేంద్రం లో అందుబాటులో ఉన్నాయని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు,అట్టి పరీక్షా పత్రాలను వారి పాఠశాలకు తీసుకు వెళ్ళవలసిందిగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేసారు. పరీక్షలను టైం టేబుల్ ప్రకారం అన్ని పాఠశాలల్లో నిర్వహించి ఆపేపర్లను వెంటనే మూల్యాంకనం చేసి మార్కులను రికార్డు చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మోసిన్ రామకృష్ణ, శివశంకర్అక్బర్ సిఆర్పి రాజేశ్వర్ మొదలగువారు పాల్గొన్నారని మండల విద్యాధికారి తెలిపారు.

## సదాశివపేట ఇశ్రితాబాద్ గ్రామ పరిధిలో పిడుగు పడి 20 మేకలు మృతి

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఇశ్రితాబాద్ గ్రామ పరిధిలో



పిడుగుపాటుతో గురువారం మేకలు మృతి చెందాయి స్థానిక వెంకటాపూర్ చెరువు సమీపంలో లచ్చయ్య చెందిన 20 పైగా మేకలు మృత్యువాత పడ్డాయి మేకల మేపడానికి వెళ్లిన లచ్చయ్య కూతురు అదృష్ట వశాత్తు ప్రమాదం నుంచి బయట పడ్డారు అలాగే పిడుగు పడినా స్థలానికి కొద్ది దూరంలో వర్షానికి తలదాచుకుంటున్న లచ్చయ్య కూతురుతో పాటు ఆమె అక్క కుమారుని బయటపడ్డారు.

## ఈనెల 20 నా జరిగే సమ్మెను జయపదం చేయండి

నారాయణఖేడ్ ఏప్రిల్ 3( సాక్ష్యం న్యూస్ )
ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్



మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 20న సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ ఏరియా కార్యదర్శి రమేష్ అన్నారు. గురువారం ఆశా వర్కర్లతో నారాయణఖేడ్లు సమ్మె గురించి తెలిపారు. కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో వచ్చి సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలవస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు జనాబాయి జ్యోతి సాయమ్మ కల్పన విజయలక్ష్మి తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

సాక్ష్యం న్యూస్. సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం లో వెల్టూర్ గ్రామంలో రేషన్ దుకాణం లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా టీజేఎల్ఎంసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి





రావడం జరిగింది పెద్ద ఎత్తున ప్రజలు రేషన్ షాప్ వద్దకు వొచ్చి సంతోషంగా సన్న బియ్యం తీసుకోవడం జరిగింది నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు పెద్దలు కూడా సన్నబియ్యం తినాలి అనే ఉదేశ్యం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నదాని అన్నారు ఇట్టి కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అద్యేక్షులు సిద్దన్న,సదాశివపేట మార్కుట్ కమిటీ చైర్మన్ సడకుల కుమార్ కంది కృష్ణ సదాశివపేట ఎమ్ఆర్ఓ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి చౌరస్తాలో ఆకస్మిక తనిఖీ

### స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు..

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గురువారం రోజున మధ్యాహ్నం పాలకుర్తి చౌరస్తాలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు





భద్రతపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అధికారులతో మాట్లాడుతూ. పాలకుర్తి చౌరస్తా నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. అధికారులే కాక, ప్రతి ఒక్కరూ నియమాలను పాటించి, భద్రతా ప్రమాణాలను అనుసరించాలి. అని అన్నారు. ఎమ్మెల్యే గారు. ఆదేశించగానే అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి, సాయంత్రానికి కొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పనులు ప్రారంభించడంతో వ్యాపారస్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మునుపటి పాలకులు చెప్పి మరిచిపోయేవారు. కానీ, ప్రస్తుత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారుచెప్పింది చెప్పినట్టుగా అమలు చేయిస్తున్నారు. ప్రజల కోసం పట్టు వదలని నాయకురాలిగా నిలుస్తున్నారు అంటూ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ తనిఖీలో ప్రముఖ అధికారులు, ట్రాఫిక్ శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, స్థానికులు పాల్గొన్నారు. పాలకుర్తి అభివృద్ధిలో ఎమ్మెల్యే తీసుకుంటున్న చొరవ ప్రజలకు మరింత విశ్వాసాన్ని కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## పాత్రికేయ మిత్రుల ఆనందోత్సవాల నడుమ పంతం విజేందర్ జన్మదిన వేడుక

సాక్ష్యం న్యూస్ ఏప్రిల్ 03 దంతాలపల్లి ప్రతినిధి :
స్థానిక మండల కేంద్రంలో సూర్య రిపోర్టర్ పంతం విజేందర్ కు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోటి పాత్రికేయ మిత్రులు.ఈ సందర్భంగా పంతం విజేందర్ తనకి శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో ఈనాడు వెంకన్న, ఆంధ్రజ్యోతి జుంకీలాల్, నమస్తే తెలంగాణ కరుణాకర్, వార్త ప్రభ పంతం సురేందర్, నిరీక్షణ వెలిశాల శ్యామ్, సాక్ష్యం న్యూస్ జెల్ల శ్రీనివాస్ మిత్రులు శ్రేయోభిలాషి లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలి

### హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం జీవవైవిద్యాన్ని కాపాడాలి

హైదరాబాద్,సాక్ష్యం న్యూస్:
ప్రపంచ పర్యావరణ సంస్థ అరుణోదయ సాంస్కృతిక సమైక్య పీడీఎస్ విజృంభణ సంస్థల ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని హైదర్గూడా లో ఉన్న %చీరూ% ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ నాయకురాలు ప్రముఖ ప్రజా గాయని పర్యావరణ పరిరక్షణ సంస్థ కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ విమలక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మీద జరిపిన దమనకాండము ప్రతి ఒక్కరు ఖండించాలి ముఖ్యంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే పున సమీక్షించుకొని అనేక రకాల జీవవైవిద్యాలకు జీవులకు ఆవాసంగా ఉన్న 400 ఎకరాల భూమిని వారసత్వ సంపదను ప్రభుత్వం కాపాడాలి రాజకీయాలకు పోకుండా పంతాలకు పోకుండా విద్యార్థుల మీద జరిగిన గమన కాండను ప్రభుత్వం వెంటనే ఆలోచించాలి హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ పోరాటం నేడు అంతర్జాతీయ స్థాయిలో అనేక సమస్యలు అనేక మంది ఈరోజు విద్యార్థి లోకానికి మూగజీవులకు బాసటగా నిలుస్తా ఉన్నాయి అరుణోదయ సాంస్కృతిక సమైక్య సహజ వనరుల సంరక్షణ కోసం జీవజాతి సంరక్షణ కోసం ఎన్నో పాటలు ఎన్నో ఉద్యమాలు నిర్వహించడం జరిగింది ఈరోజు విద్యార్థులు చేస్తున్న పోరాటం కూడా న్యాయబద్ధమైనది విద్యార్థి పోరాటానికి అందరం బాసటగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ డాక్టర్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ధమనకాండను ప్రతి ఒక్కరు ఖండించాలి ముఖ్యంగా విద్యార్థులపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి ప్రభుత్వం పంతాలకు పోకుండా విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని మానవీయ కోణంలో పర్యావరణ పరిరక్షణ కోణంలో అర్థం చేసుకొని అనేక రకాల జంతువులు అర్ధనాదాలతో అర్ధరాత్రి రోడ్ల మీదికి వచ్చి ఏడుస్తూ దిక్కుతోచని స్థితిలో జాతీయ పక్షి రాష్ట్ర జంతువు ఎంతో దయనీయమైన స్థితిలో అర్ధనాదాలు చేస్తా ఉన్నాయి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతిరోజు ప్రకృతికి పర్యావరణం నాకు అనుకూలంగా ఉందని మాట్లాడే వ్యక్తి ఈరోజు పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ జీవజాతిని జీవవైవిద్యాన్ని హత్య చేసిన వ్యక్తిగా నిలవడం అనేది అత్యంత బాధాకరం వెంటనే విశ్వవిద్యాలయంలో సాధారణ పరిస్థితి నెలకొల్పి అరెస్టు చేసిన విద్యార్థుల భేషరత్తుగా విడుదల చేసి విద్యార్థుల మీద పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకొని అఖిలపక్షం మీటింగ్ ఏర్పాటు చేసి యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ నియమించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీదనే ఉన్నది కేవలం మాటలకే కాకుండా చేతులు కూడా పర్యావరణాన్ని కాపాడే ప్రభుత్వంగా పర్యావరణాన్ని ప్రేమించే ప్రభుత్వంగా ఉండవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది అందుకు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలందరూ కూడా వ్యక్తిగత స్వార్థ రాజకీయాలు పక్కనపెట్టి పర్యావరణ పరిరక్షణ మనందరి సంరక్షణగా భావించాలి ఈ పోరాటంలో మీడియా కూడా కీలకమైన పాత్ర పోషించాలి ఈ పోరాటం అంతిమ విజయం సాధించిందాకా అందరం ఉమ్మడి వేదిక మీదకి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చల్లూరు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ నేడు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా హైదరాబాద్ నగరానికి ఆక్సిజన్ అందిస్తున్న అటవీ సంపద జంతు సంపద వారసత్వ సంపద పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉంది కేవలం ప్రభుత్వం ప్రకటనలు మాత్రమే చేస్తూ తప్ప చేతలలో



ఎక్కడ కూడా పర్యావరణ కాపాడట్లేదు ఇప్పటికే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఓ యుద్ధ భూమిగా మార్చింది ప్రభుత్వం రాత్రికి రాత్రి జెసిబిలను ఏర్పాటుచేసి విద్యార్థులను లాటి దెబ్బలతో కొట్టి మానవత్వం లేకుండా క్రూరంగా ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్య అన్నారు ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి పర్యావరణ ఉద్యమం అభినందనలు తెలిపారు భవిష్యత్తులో విద్యార్థులు చేస్తున్న అన్ని పోరాటాలకు ప్రతి ఒక్కరం బాసటగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దయానంద రావు గారు మాట్లాడుతూ ఉ న్నది ప్రకృతి సంపదన కాపాడ్డానికి భవిష్యత్తు తరాలకి మన ఇవ్వగలిగిన ఒకే ఒక్క ఆస్తి పర్యావరణ పరిరక్షణ ఇప్పటికే హైదరాబాద్ మహానగరం మొత్తం కాంక్రీట్ జంగిల్ గా మారిపోయింది ఒకప్పుడు హైదరాబాద్ అంటే సరస్సుల నగరం ఉ ద్యానవనాల నగరంగా పేరు ఉండేది నేడు హైదరాబాద్ అంటే కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారింది దేశంలోనే అత్యధిక కాలుష్యభరితమైన నగరాలలో రోజురోజుకు హైదరాబాద్ మొదటి స్థానానికి చేరబోతుంది ఇటువంటి పరిస్థితులలో దాదాపుగా 40 50 సంవత్సరాల వయసున్న మొక్కలని జెసిబి లతో కొట్టేయడం నాశనం చేయడం అంటే పర్యావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హత్య లాగా భావించాలి ఇందుకోసం ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న విద్యార్థుల ఒక పోరాటం కేవలం వాళ్ల స్వార్థం కోసం వాళ్ళ స్వలాభం కోసం కాదు ఆ పోరాటంలో న్యాయం ఉంది ధర్మం ఉంది సత్యం ఉంది భవిష్యత్తు తరాలకి కావలసిన ఆక్సిజన్ కోసం చేస్తున్న ఈ పోరాటాన్ని ప్రతి ఒక్కరు ముందుండి నడిపించాలి ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. లేనియెడల ప్రభుత్వానికి తీవ్ర ప్రతిఘటన తప్పదని సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో %ాణుాఖ% విజృంభన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అల్లూరి విజయ్ మాట్లాడుతూ విద్యార్థిలోకం ఏ స్వార్థం లేకుండా చేస్తున్న పోరాటం మీద ప్రభుత్వం అత్యంత దారుణంగా లాఠీలు ఝులిపిస్తూ ఆడపిల్లలను కూడా చూడకుండా మానవత్వాన్ని మరచి పోలీసుల బలగాన్ని ప్రయోగించి అర్ధరాత్రి అని చూడకుండా విశ్వవిద్యాలయాన్ని మారణకాండగా మరిచారు విద్యార్థుల లోకానికి విప్లవ జేజేలు తెలుపుతూ ప్రభుత్వం మెడలు వంచుదాం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం పోరాటం జాతి అంతర్జాతీయ స్థాయి విద్యార్థులు పోరాటంగా తీర్చిదిద్దుదాం విద్యార్థులు తలుచుకుంటేనే తెలంగాణ వచ్చింది. విద్యార్థుల త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్ర ఈరోజు నిర్మాణం జరుగుతుంది ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంతాలకు పోకుండా వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం పేదోడికి సన్న బియ్యం

సాక్ష్యం న్యూస్ ఏప్రియల్ 03 తొర్రూరు ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం పట్టణ కేంద్రంలోని రేషన్ షాపులలో డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని, ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ఇచ్చిన 6 గ్యారంటీలను నేరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం



సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు కాంతాల సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగ సురేందర్ రెడ్డి, దొంగరి రేవతి శంకర్, కిషన్ యాదవ్, వెంకన్న యాదవ్, ముద్దసాని సురేష్, మనోహర్,జలగం వెంకన్న, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్,రేషన్ డీలర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు తంబు వి ధానాన్ని రద్దు చేయాలి

### భవన నిర్మాణ కార్మికులకు రూ. 6 వేలు పెన్షన్

### భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
భవన నిర్మాణ కార్మికులకు తంబు విధానాన్ని




రద్దు చేసి, భవన నిర్మాణ రంగంలో పనిచేస్తూ 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు నెలకు రూ. 6వేల పెన్షన్ ఇవ్వాలని ఏఐటీయూసీ తెలం గాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 2వ మహాసభకు జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్ అధ్యక్షత నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు.ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు నేడు సమస్యల నిలయంగా మారిం దని ఆరోపించారు.కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిరం తరం అండగా నిలిచి పోరాడుతుంద న్నారు.గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు.ఆన్లైన్ అప్డేటుక్కు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిగాల్సివస్తుం దన్నారు.అన్లైన్ అప్డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టు తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందు లకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సి న సెస్సు సక్రమంగా వసూలు చేయక పోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదన్నారు.సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిం చాలని ప్రభుత్వాన్ని కోరారు.మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడీపై సమగ్ర విచారణ జరిపించా లని ఆయన కోరారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలస కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.సంక్షే బోర్డు ను ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆరోపించారు. దాన్ని రక్షించుకోవలసిన బాధ్యత కార్మికులపై ఉ ందన్నారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆది రంగారెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అందె అశోక్,జిల్లా అధ్యక్షు లు బెక్కంటి సంపత్,శివలింగు కృష్ణ, కర్ణాల చంద్రం,పిట్ల మల్లేశం,తవుసుప ల్లి బిక్షపతి,మంద శ్రీనివాస్,గంగాధర తిరుపతి,బోయిని రాములు,కుడిక్యా ల బాల్ మోహన్,కత్తుల భాస్కర్ రెడ్డి, రామగళ్ళ నరేష్,కానుగుల రమనా కర్,గూడూరి మల్లేశం,గజ్జల సురేందర్, మల్లం అంజయ్య,మల్కని పార్థు,సిరి గిరి ముత్తిలింగం,తదితరులు పాల్గొన్నారు.



## అంధకారంలో ఆర్మూర్ పార్క్

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:
ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల పార్కులో గత 15 రోజులుగా విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో అంధకారం నెలకొంది. వేసవికాలం ప్రారంభం కావడంతో సేద తీరేందుకు పిల్లలు, మహిళలు వృద్ధులుసాయంకాల నడకకొనసాగించడానికి ఇబ్బందికరంగా మారింది. ఆర్మూర్ పట్టణంలో ఏకైక పార్కు ఉన్నందున పట్టణంలోని ప్రజలు పిల్లలు సేద తీరేందుకు ఇక్కడికి వస్తుంటారు. ఉదయం పూట కాలినడక జరిపే ప్రజలు విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో చీకట్లో నడక కొనసాగించేటప్పుడు ప్రమాదాలు జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ పార్కులో పలుసార్లు పాములు కనిపించిన సందర్భాలు కూడా ఉన్నందున చిన్నపిల్లలు మహిళలు



పార్కులో సేద తీరడానికి రావడానికి జంకుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించినందున విద్యార్థులు పొందుపోయే వరకు ఆటలాడుకునేందుకు ఇబ్బందికరంగా తయారైంది. వందల సంఖ్యలో వచ్చే ప్రజలకు సరియైన వెలుతురు లేకపోవడం ద్వారా ఇబ్బందులకు గురవుతున్నారు. పార్కు పక్కనే సాంఘిక సంక్షేమ పాఠశాల ఉన్నందున విద్యార్థులు ఉదయం పూట వ్యాయమం చేయడానికి ఇక్కడికే వస్తుంటారు. విద్యుత్ దీపాల వెలుతురు లేకపోవడంతో విద్యార్థినిలు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. పార్కులో వాటర్ ట్యాంక్ పై ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలలో సగభాగం వెలగకపోవడంతో చీకటి అలుముకుంటుంది. మున్సిపల్ అధికారులు స్పందించి, మాడిపోయిన విద్యుత్ దీపాల స్థానంలో కొత్త వాటిని బిగించి వెలిగేలా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు వాపోతున్నారు.

## సదాశివపేట మండలం సూరారం గ్రామంలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ఎంపీయుపిఎస్

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామంలో నందు 03.04.2025 గురువారం నాడు విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు విద్యార్థులు చెరుకుగా పాల్గొంటూ వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ఉర్దు మేడం తెలుగు మేడం మధ్యమాల్లో చక్కగా బోధించారు కార్యక్రమంలో డీ ఒగా సాత్విక్ ఎంఈఓ శంకర్ ప్రధానోపాధ్యాయులుగా శివకుమార్ ఉపాధ్యాయులుగా ఈశ్వరి దివ్య రమేష్ నాగలక్ష్మి శ్రావణ భార్గవి ఉ ర్దూ మీడియం నుండి ఉపాధ్యాయులుగా శిరిన్ బేగం షిరిన్ ఫాతిమా బయాన్ జైనాబ్ సైతాన్ నీలోఫర్ పరాన్ ఫర్ హాన్ షేక్ శైజన్ తదితరులు పాల్గొన్నారు మార్గదర్శకులుగా ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్ శివశంకర్ ఉపాధ్యాయులు బాలరాజ్ సిరాజ్ అహ్మద్ శుజావుద్దీన్ నిర్వర్తించారు సి ఆర్ పి నాగరత్నం చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానం చేశారు



## సేవా కార్యక్రమాల్లో షేక్ సత్తార్ సాహెబ్

### ప్రార్థించే పెదవులు కన్నా పంచే చేతులు మిన్న అంటారు - అదే మానవ సేవే దైవ సేవ

సాక్ష్యం(హైదరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 3):
మా కేర్ మరియుకన్సర్న్ సేవా సంస్థ సహాయ కార్యక్రమాల్లో భాగంగా అల్లాహు తలా కల్పించిన అవకాశంతో మా పెద్ద కూతురు జారినా షాహిన్





అల్లుడు అక్బర్ బాబు మరియు చిన్న కూతురు సబీహా షాహీన్ అల్లుడు షరీఫ్ వారి ఆర్థిక సహాయంతో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మరియు మా మనవరాలు షాషా పుట్టినరోజు సందర్భంగా మా ఇంటిలో 93 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది.

## పోలీస్ కమిషనర్ ని మర్యాదపూర్వ కంగా కలసిన నూతన పబ్లిక్ ప్రాసిక్యూ టర్ యస్ ఆత్మరాములు

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్ కోర్టు మరియు స్పెషల్ ఫోక్సో కోర్టు నూతన పిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన యస్ ఆత్మ రాములు, గురు వారం రోజు మర్యాదపూర్వ కంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్




అభినందించి. ఫోక్సో మరి యు మహిళలకు సంబంధించిన కేసు లలో హత్య కేసులలో నేరస్తులకు శిక్ష లు పడే విధంగా కృషి చేయాలని, మరియు కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.

## చిన్నారిలు మేఘన, వర్షిని లకు సమ్మి గౌడ్ ఆశీర్వాదాలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన గాదగోని వాణి-రమేష్, గాదగోని రవళి-నరేష్ దంపతుల కుమార్తెలు మేఘన,వర్షిని ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. సమ్మిగౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. చిన్నారులకు నూతన వస్త్రాలు



బహుకరించి ఆ దేవుడి ఆశీస్సులు నిండు నూరేళ్ల ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్ ,సురేష్ గౌడ్ ,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) : రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో రేషన్ షాపును కలెక్టర్ గురువారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న



బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె.నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రజా పాలన కాదు బుల్డోజర్ పాలన

### హెచ్ సి యూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్నాం

### సెలవు దినాలలో బుల్డోజర్ పంపి అడవులను ధ్వంసం చేయడం రేవంత్ సర్కార్ కి సిగ్గుచేటు

### హెచ్ సి యూ విద్యార్థులకు మద్దతుగా సిద్దిపేటలో బిఆర్ఎస్వి ర్యాలీ

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
సిద్దిపేటలో హెచ్ సి యూ విద్యార్థుల కు మద్దతుగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో చిన్నకోడూరు మండల అధ్య క్షుడు



గుజరాజు,సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షులు బండి శ్రీకాంత్, నారాయణరావుపేట మండల అధ్యక్షులు ఆకుల సతీష్, నంగునూరు మండల అధ్యక్షులు గోవిందరం రవి లు కలిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డి యాదగిరి మాట్లాడుతూ..ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూము లు పెద్దలు ఇచ్చిన ఆస్తిని, పర్యావర ణం లేకపోతే ఇతర రాష్ట్రాల్లో జరిగిన విధ్వంసం జరుగుతుందని ఎన్నో కళ్ళ బుల్లి మాటలు చెబుతూ రాష్ట్ర ప్రజల ను మోసం చేసి ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న భూములను అమ్మడం దేనికి అని ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రాంత ప్రజల ఆయువు హెచ్ సి యూ అటవీ ప్రాంతం,అటువంటి యూనివర్సిటీ భూమిని రేవంత్ రెడ్డి తన ఆదాయ సమీకరణల కోసం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించుటని తీవ్రంగా ఖండిస్తున్న మన్నారు. హెచ్ సి యూ భూమిని యూనివర్సిటీకి కేటాయించాలని విద్యార్థులు చేస్తున్న స్వచ్ఛంద నిరసనను రేవంత్ రెడ్డి సర్కారు పెయిడ్ ఆర్టిస్టులుగా గుంట నక్కలుగా పోల్చడం సరికాదన్నారు. నిరసన తెలియజేస్తున్న విద్యార్థులపై పోలీసు బలగాలతో కేసులు నమోదు చేస్తూ, అడ్డు వచ్చిన విద్యార్థులను ఇష్టరీతిగా కొట్టడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో పదవులు పొందడం కోసం రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇదే హెచ్ సి యూ యూనివర్సిటీకి వచ్చి విద్యార్థులకు అండగా ఉంటామని చెప్పి వెళ్ళాడు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు వీపులు పగలగొడుతుంటే ఎందుకు పెదవి విప్పడం లేదన్నారు. ఎన్నో రకాల వన్య ప్రాణులకు ఔషధ మొక్క లకు నిలయమైన హెచ్ సి యూ అడవిని వందలాది బుల్డోజర్లతో నేల మట్టం చేయడానికి ఖండిస్తున్నామ న్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత ప్రజా సమస్యల మీద కాదు రాష్ట్ర



భూముల పైన దృష్టి సారిం చింది. హెచ్ సి యూ భూములను తిరిగి యూనివర్సిటీకి అప్పగిం చేంతవరకు విద్యార్థులతో కలిసి బిఆర్ఎస్వి పోరాటం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం మరింత మొండిగా వ్యవహరిస్తే మరో విద్యార్థి ఉద్యమా నికి సిద్దిపేట విద్యార్థి విభాగం కదిలి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు భూక్య బిక్షప తి నాయక్,పెరిక మధు,పడిగే ప్రశాం త్,తప్పట పరుశు రాములు,గుర్రం సతీ ష్ కురుమ నరేష్,పిట్ల రాకేష్,పడిగ లింగం,దుర్గం దినేష్,కుంచం రమేష్, పిట్ల వంశీ,చెట్టుపల్లి భానుచందర్, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి,దబ్బేట మహే ష్,పిట్ల భాస్కర్,బత్తుల ఆకాశ్, పాప గారి శ్రీకాంత్,సంపంగి శ్రీకాంత్,పొన్నా ల నాగరాజ్,ఎరుపుల హరికృష్ణ, కార్ రమేష్,పరశు రాములు,గణపురం సాయి,కొట్టం ఎలారెడ్డి నరేష్ గుండెల్లి నాగరాజు,యోగేష్,దాసరి రమేష్, సాయి రెడ్డి,సాయి కిరణ్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, బాబు,వేణు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ను ఆదర్శంగా తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
తెలంగాణ సాయుధ పోరాటం తొలి పోరాటయోధుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకుని జీవన విధానాన్ని అలవర్చుకోవాలని హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. దొడ్డి కొమురయ్య 98వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, ముక్తి కోసం విముక్తి ఉద్యమంగా కడవండి గ్రామంలో ఒక సాధారణ కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి హాజరు కావడం గర్వకారణమని అన్నారు. అప్పట్లో నిజాం పాలనలో జాగిదారులు, దేశ్ముకులు, భూస్వాములు, పాండేలు, మొదల్కైన దొరల ఆగడాలకు విసిగి వేసారిన ప్రజలను చ్కైతన్యపరిచి జనగామ తాలూకా విసునూరు దేశ్ ముక్ రామచంద్రారెడ్డి ఆధీనంలో నున్న 60 గ్రామాలలో ఒకట్కైన కడవెండి రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మకు వ్యతిరేకంగా అనేకమార్లు గొడవలు జరగడం తొలిసారిగా పన్నులు చెల్లింపు కార్యక్రమాన్ని నిలిపివేయడం జరిగింది కొమురయ్యను హతమార్చాలని కక్ష సాధింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో ఆత్మరక్షణ కోసం 60 మంది వాలంటరీ దళాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఇంతటి ఉద్యమ స్ఫూర్తి స్మరించుకోవడం ఎంత్కైనా ఉందని ఆయన అన్నారు సుమారు 200 మంది ప్రజలు పైగా దొరలకు వ్యతిరేకంగా నినాదాలతో ఆ జరిగింది, అని దొరల ఆధీనంలో ఉన్న భూములను పంచడం జరిగిందని ఆయన



ప్రదేశాలంతా ఊరిస్తూ ర్యాలీగా బయలుదేరిన సమయంలో గడికి ఎదురుగా ఉన్న ప్రైవేటు రక్షణ దళం ర్యాలీగా వస్తున్న ప్రజలను చూసి దిగ్భ్రాంతుల్కై మిష్కల్ అలీ నాయకత్వంలోని దొరల రక్షణ బృందం కాల్పులు జరపడం జరిగింది ఆ క్రమంలో దొడ్డి కొమరయ్య మరణించడం జరిగింది శాంతియుతంగా జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి దొడ్డి కొమురయ్య మరణం స్ఫూర్తిదాయకమై చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు సైతం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వైవి గణేష్, బీసీ వెల్ఫేర్ అధికారి రాంరెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాస్ కుమార్ , జిల్లా టూరిజంఅధికారి శివాజీ, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి ఆసనాల శ్రీనివాస్ గౌడ సంఘం అధ్యక్షులు రామస్వామి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామ్, ఎన్జీవో నాయకులు మండల పరశురాములు మరియు వివిధ కుల సంఘ నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార అహంతో రాజ్యాంగాన్ని అవ హేళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**రాజ్యాంగాన్ని పరిరక్షించుకోకుంటే ఇబ్బందులు తప్పవు**

**కోహెడ మండలంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర**

**హాజరైన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్న దని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేట జిల్లాలో కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మ య్య సీనియర్ నాయకుల బసవరాజ్ శంకర్ తో కలిసి కోహెడ లో నిర్వహిం చిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కోహెడ మండల ఇంచార్జ్ పాదయా త్రలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మోడీ అవలంబిస్తున్న తీరును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఎఐసిసి తీసుకున్న నిర్ణయం మేరకు పై కార్యక్రమానికి కోహెడ మండల ఇన్చా ర్జిగా నియమించారని అన్నారు. ఎంతో శ్రమించి




రాసిన రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరి స్తుంది అని అన్నారు. అందరి సమ్మతి తో ఆమోదింపజేసి అమలులోకి తీసు కువచ్చిన రాజ్యాంగం పట్ల అధికార అహంతోనే బిజెపి కేంద్ర ప్రభుత్వం రా జ్యాంగాన్ని మారుస్తున్నదని అన్నారు. అదే జరిగితే బడుగు బలహీన వర్గాల ప్రజలకు మైనార్టీలకు అన్యాయం జరు గుతుందని అన్నారు. ప్రజలు ఇప్పుడై నా మేల్కొని మన హక్కులను మనం కాపాడుకునేలా ప్రతి ఒక్కరు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి తరలి రావాలి అని అన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఇబ్బందులు తప్పవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోహె డ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జ యరాజ్ వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివారె డ్డి యూత్ కాంగ్రెస్ శివ సాయి సీనియ ర్ నాయకులు రాగుల శ్రీనివాస్ గయా జుద్దీన్ హర్షద్ బాబూ తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షనే కాంగ్రెస్ లక్ష్యం

### జై భీమ్ జై బాపు జై సంవిధన్ అనే నినాదంతో గ్రామాల్లో పాదయాత్ర

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ అమిత్ షా అంబేద్కర్ పై మరియు భారత రా జ్యాంగాన్ని అవమానపరిచేలా మాట్లా డడాన్ని నీరసిస్తూ దేశ వ్యాప్తంగా రా జ్యాంగ పరిరక్షనే ధ్యేయంగా గురువా రం రోజు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికా ర్జున ఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ల ఆదేశాల మేరకు చిన్నకో దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మ హేందర్ యాదవ్ ఆధ్వర్యంలో చిన్న కోడూరు మండల పరిధిలోనీ అనం తసాగర్,చెర్లంకిరెడ్డిపల్లి గ్రామంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కోర్డినేటర్లుగా సిద్ది పేట కౌన్సిలర్ సాకి ఆనంద్ ,డీసీసీ ప్ర ధాన కార్యదర్శిమహమ్మొద్ షాబోద్దీన్ లు పాల్గొని వారు మాట్లాడుతు బీజేపీ ప్రభుత్వం రెండు నాలుకల ధోరణిల ప్ర వర్తిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మా ప్రియతమా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి దేశ చరిత్ర లో ఏ పార్టీ చేయని విధంగా ఎస్సి వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికి సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందాన్నారు. అంతే కాకుండా బీసీ అని చెప్పుకునే నరేంద్రమోడీ బీసీ లపై చిత్తశుద్ధి ఉంటే గత 10 ఏండ్లు గా కేంద్రం లో అధికారం లో ఉండి బీసీల కు రిజర్వేషన్ ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు
మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి అసెంబ్లీ లో బిల్లు ఆమోదింపజేసిందన్నారు. ఈ బీజేపీ నాయకులు బీసీలపై చిత్త శుద్ధి ఉంటే పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టి బిల్లును ఆమోదింప చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మం డల ఉపాధ్యక్షులు చందబోయిన పరశురాం,వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్య క్షులు ఉడుత ప్రశాంత్,నాయకులు నముండ్ల వినోద్,బైరి యాదగిరి,కొమ్ము ఎల్లయ్య,మెట్ల అజయ్,దొంతర బోయి న సంపత్,రాజా వర్ధన్ రెడ్డి,ఉడుత వేణు,కొమ్ము నర్సింలు,నూనె నర్సిం లు,కొట్టే సంపత్,ఎల్లారెడ్డి, కర్రె మధు, దుగ్యాని వెంకటయ్య,పంతం శీను, తదితరులు పాల్గొన్నారు.



## రంగాల్లో సిద్దిపేట పట్టణాన్ని ముందం జలో ఉంచుటకు కృషి చేద్దాం

### -కమిషనర్ అశ్రిత్ కుమార్

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
సిద్దిపేట పురపాలక సంఘం 2024-25 సంవత్సరమునకు గాను 84.15 శాతం పన్ను వసూలు చేసి అత్యుత్తమ పని తీరును కనబరిచినందుకుగాను కమి షనర్ అశ్రిత్ కుమార్ కి సిడిఎంఎ డా.శ్రీదేవి ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందనలు తెలపడం జరిగింది. సిద్దిపేట పురపాలక పాలకవర్గం,ము న్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్ర జల సహకారంతో ఇట్టి పన్ను వసూలు చేయగలిగామని ఇందుకు సహక రించిన ప్రతి ఒక్కరికి కమిషనర్ అశ్రిత్ కుమార్ అభినందనలు మరియు ధ న్యవాదాలు తెలిపారు. అన్ని రంగాల్లో సిద్దిపేట పట్టణాన్ని ముందంజలో ఉం చుటకు కృషి చేద్దామన్నారు.



# కోల్‌కతా నైట్ రైడర్స్ ఘన విజయం



**80 పరుగుల తేడాతో సన్ రైజర్స్ పై గెలుపు**
**దంచికొట్టిన కేకేఆర్ బ్యాటర్లు..**
**సన్‌రైజర్స్ హ్యాట్రిక్ ఓటమి..**

ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అనంతరం వరుస మ్యాచ్‌ల్లో ఘోరంగా విఫలమవుతూ హ్యాట్రిక్ ఓటములను చవి చూసింది. సొంత గడ్డతోపాటు ఇతర ప్రాంతాల్లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ పరాభవాన్ని మూటగట్టుకుంటోంది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ అన్నింట్లో ఘోరంగా విఫలమైంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన పోరులో సన్‌రైజర్స్‌ను 80 పరుగుల తేడాతో కోల్‌కత్తా చిత్తుగా ఓడించింది. స్ట్రాటజీ మార్చి మొదట బౌలింగ్ చేసినా కూడా జట్టు ప్రదర్శనలో ఏమాత్రం మార్పు రాకపోవడంతో సన్‌రైజర్స్ అభిమానులు నైరాశ్యంలో మునిగారు. మొదట టాస్ గెలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ ఎంచుకోవడంతో కోల్‌కత్తా నిర్ణీత 20 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 200 పరుగులు చేయగా..



16.4 ఓవర్లకు 120 పరుగులు మాత్రమే చేసి సన్‌రైజర్స్ కుప్పకూలింది. అంతకుముందు నిర్ణీత 20 ఓవర్లలో కోల్[కతా నైట్ రైడర్స్ 6 వికెట్లు కోల్పోయి 200 పరుగులు చేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటింగ్ కు దిగింది. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఆరంభంలోనే ఇద్దరూ పెవిలియన్ చేరారు. తన మొదటి ఓవర్లోనే హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ క్వింటన్ డికాక్(1) వికెట్ ను పడగొట్టాడు. 14 పరుగుల వద్ద జట్టు మొదటి వికెట్ కోల్పోగా.. తర్వాత ఓవర్లో సునీల్ నరైన్(7)ను షమీ వెనక్కి పంపాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కేకేఆర్ బ్యాటర్లు తమ బ్యాట్ ను ఝులిపించారు. వెంకటేష్ అయ్యర్(60), రఘువంశీ(50), అజింక్యా రహానే(38) , రింకూసింగ్ రాణించారు.

రఘువంశీ 32 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 50 పరుగులు చేయగా.. వెంకటేష్ అయ్యర్ 29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో విరుచుకుపడి 60 పరుగులు చేశాడు. ఈ క్రమంలో కోల్ కతా నైట్ రైడర్స్ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 200 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కు 201 పరుగులు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. బౌలింగ్ లో మహ్మద్ షమీ, పాట్ కమిన్స్ జీషాన్ అన్సారీ, హర్షల్ పటేల్, కమిందు మెండిస్ తలో వికెట్ పడగొట్టారు.

## ప్రత్యర్థిని గట్టిగా దెబ్బకొట్టిన సిరాజ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును తమ సొంత గడ్డపై గుజరాత్ టైటాన్స్ చిత్తుగా ఓడించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. గుజరాత్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్రత్యర్థిని గట్టిగా దెబ్బకొట్టాడు. మూడు వికెట్లతో సత్తా చాటి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. అయితే సిరాజ్ గత సీజన్ వరకూ ఆర్సీబీతోనే కలిసి ఆడాడు. ఇదే చిన్నస్వామి మైదానంలోనే ప్రాక్టీస్‌తో పాటు వికెట్లు కూడా తీశాడు. ఇప్పుడు వాళ్లకే ప్రత్యర్థిగా బరిలోకి దిగి తన ఫైర్ చూపించాడు. మూడో ఓవర్‌లోనే యంగ్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (4)ను క్లీన్ బౌల్డ్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. ఆ తర్వాత డేంజర్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ లివింగ్ స్టోన్‌ను పెవిలియన్ చేర్చి ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. సిరాజ్ దెబ్బకు ఆర్సీబీ మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఇలా గుజరాత్ విజయంలో సిరాజ్ కీలక పాత్ర పోషించాడు. ఆర్సీబీతో ఉన్న అనుబంధాన్ని సిరాజ్ గుర్తుచేసుకున్నాడు. 'నేను ఇక్కడ ఏడేళ్లు ఆడాను. నా జెర్సీ రెడ్ నుంచి బ్లూ కి మారిపోయింది. ఇక్కడికి వచ్చాక కాస్త ఎమోషనల్ అయ్యాను. కానీ, బౌలింగ్ చేస్తున్నప్పుడు ఇవేవీ ఆలోచించను. నేను రొనాల్డో ఫ్యాన్. అందుకే వికెట్ తీసిన సమయంలో అలా సెలబ్రేట్ చేసుకుంటున్నా. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు బ్రేక్ వచ్చినప్పుడు నా తప్పులు తెలుసుకున్నా. ఫిట్‌నెస్‌పై వర్కౌట్ చేశా' అని సిరాజ్ పేర్కొన్నాడు.



## వైరల్‌గా మారిన శుభ్‌మన్ గిల్ పోస్ట్

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఆర్సీబీ నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. అయితే మ్యాచ్ అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇది విరాట్ కోహ్లీకి కౌంటర్ ఇస్తున్నట్లుగా ఉందంటూ నెటిజన్లు అభిప్రాయడుతున్నారు. 170 పరుగుల ఛేదనను గుజరాత్ దీటుగానే ఆరంభించింది. కానీ, అంతలోనే 4.4 ఓవర్ వద్ద తొలి వికెట్ కోల్పోయింది. భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో ఓపెనర్ గిల్ (14 పరుగులు) క్యాచౌట్‌గా పెవిలియన్ చేరాడు. అయితే గిల్ ఔటైనప్పుడు విరాట్ కోహ్లీ గట్టిగా అరుస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ సమయంలో ప్రేక్షకుల అరుపులతో స్టేడియం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మీటర్‌పై శబ్దం 126 డెలిబుల్స్‌గా నమోదైంది. అయితే తాను ఔటైన సందర్భంలో ప్రత్యర్థి జట్టు అతిగా సంబరాలు చేసుకోవడంపైనే గిల్ కౌంటర్ ఇచ్చాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.'ఈ గ్రౌండ్ లో ఆర్సీబీని 170 పరుగుల్లోపే కట్టడి చేయడం బాగుంది. పిచ్ కూడా ఒక్కోసారి ఒక్కోలా స్పందిస్తుంటుంది. ఇక్కడ 250o స్కోర్ చేసే ఛాన్స్ కూడా అయితే త్వరగా వికెట్లు తీస్తేనే ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు వీలుంటుంది. తొలి 8 ఓవర్లలో ఫాస్ట్ బౌలర్లకు మంచి ఆరంభం దక్కింది. త్వరగా ఆర్సీబీ వికెట్లు తీస్తేనే మ్యాచ్‌పై పట్టు దొరుకుతుందని భావించాం. మా బౌలర్లు కూడా అలాగే శ్రమించారు. పిచ్‌ను బట్టి మా బ్యాటింగ్‌లో మార్పులు చేసుకున్నాం' అని మ్యాచ్ తర్వాత గిల్ పేర్కొన్నాడు.తాజా మ్యాచ్ తో గుజరాత్‌కు రెండో విజయం సాధించింది. ప్రస్తుతం 4 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు మూడింట్లో రెండు మ్యాచ్‌ల్లో గెలుపుతో ఆర్సీబీ ఖాతాలో కూడా 4 పాయింట్లు ఉన్నాయి. మెరుగైన రన్‌రేట్ కారణంగా ఆర్సీబీ మూడో స్థానంలో ఉంది.



## మీరు జర్నలిస్ట్‌లా.. స్క్రిప్ట్ రైటర్లా?

### ఓ మీడియా ప్రతినిధిపై సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం

ఓ మీడియా ప్రతినిధిపై టీమిండియా టీ20 కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'మీరు జర్నలిస్ట్‌లా.. స్క్రిప్ట్ రైటర్లా'అని మండిపడ్డాడు. తనపై తప్పుడు కథనాలను ప్రచురించారని సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశాడు.టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టును వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. వచ్చే సీజన్ నుంచి అతను గోవాకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ విషయాన్ని జైస్వాల్ కూడా అంగీకరించాడు. గోవా జట్టు కెప్టెన్సీ ఆఫర్ ఇవ్వడంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తాను ఎంతో రుణపడి ఉంటానని కూడా చెప్పాడు. జాతీయ జట్టు తరఫున మ్యాచ్‌లు లేనప్పుడు గోవా తరఫున దేశవాళీ మ్యాచ్‌లు ఆడుతానని తెలిపాడు. అయితే యశస్వి జైస్వాల్‌తో పాటు ముంబై జట్టులోని ఇతర ఆటగాళ్లతో కూడా గోవా క్రికెట్ అసోసియేషన్ టచ్‌లో ఉందని ఓ మీడియా కథనాన్ని ప్రచురించింది. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ముంబై జట్టును వీడేందుకు సిద్ధమయ్యాడని పేర్కొంది. ఈ కథనంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సూర్యకుమార్ యాదవ్.. అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్‌ను షేర్ చేస్తూ సదరు జర్నలిస్ట్‌పై మండిపడ్డాడు. కామెడీ సినిమాలు చూడటం మానేసి ఇలాంటి వార్తలు చదవడం మొదలుపెడుతానని సెటైర్లు పేల్చాడు.'నువ్వు స్క్రిప్ట్ రైటరా? జర్నలిస్ట్‌వా..? ఇక నుంచి నవ్వుకోవాలంటే కామెడీ సినిమాలు చూడటం మానేసి ఈ ఆర్టికల్స్ చదవడం మొదలుపెట్టాలి. ఇదో చెత్త కథనం' అని సూర్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశాడు. సూర్య విమర్శలతో సదరు మీడియా సంస్థ ఈ ఆర్టికల్‌ను అప్‌డేట్ చేసింది. సూర్యకుమార్ యాదవ్ ఈ వార్తలను ఇంకా ధృవీకరించలేదని పేర్కొంది.



## లక్నో క్యాంపులోకి జాయిన్ అయిన ఆకాశ్ దీప్



ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో రెండింటిలో ఓడిపోయి విమర్శలను మూటగట్టుకుంది. ప్రస్తుతం లక్నో పాయింట్ల పట్టికలో రెండు పాయింట్లతో -0.150 రన్ రేట్‌తో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ముఖ్యంగా కెప్టెన్ రిషభ్ పంత్.. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా విఫలమవుతున్నాడు. ఈ క్రమంలో ఇప్పుడు లక్నో జట్టుకు ఓ బిగ్ బూస్ట్ అందింది. ఆ జట్టులోకి కీలక ప్లేయర్ ఎంట్రీ ఇచ్చాడు. లక్నో క్యాంపులోకి ఆకాశ్ దీప్ జాయిన్ అయ్యాడు. అతడు జట్టుతో కలిసిన వీడియోను ఫ్రాంఛైజీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆకాశ్ దీప్ హౌస్ లోకి వచ్చేశాడు అని రాసుకొచ్చింది. వీడియోలో ఆకాశ్ దీప్ కారులో నుంచి దిగి తన సహ ఆటగాళ్లతో కరచాలనం చేస్తూ కనిపించాడు. ఆకాశ్ దీప్.. ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో వెన్ను గాయంతో ఇబ్బంది పడ్డాడు. దీంతో అప్పటి నుంచి అతడు చికిత్స తీసుకుంటూనే ఉంటున్నాడు. 2024 డిసెంబరు నుంచి అతడు ఆటకు దూరంగా ఉన్నాడు. ఈ క్రమంలోనే అతడు ఐపీఎల్ ప్రారంభ మ్యాచులకూ దూరమయ్యాడు. ఇప్పుడు అతడు.. లక్నో నెక్ట్స్ ముంబయి ఇండియన్స్‌తో ఆడబోయే మ్యాచ్ కోసం ఎంట్రీ ఇచ్చాడు.లక్నో... ఆకాశ్ దీప్‌ను ఐపీఎల్ 2025 వేలం పాటలో రూ.8 కోట్లకు కొనుగోలు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ తో పోటీ పడి మరీ అతడిని దక్కించుకుంది. ఆకాశ్ దీప్ 2022 నుంచి ఆర్సీబీ తరఫున ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 8 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. అందులో 7 వికెట్లు తీశాడు. ఇప్పుడు ఇతడు లక్నో జట్టులోకి చేరడంతో బౌలింగ్ లైనప్ లో మరింత బలం వచ్చినట్టుంది. కెప్టెన్ పంత్ కు చేతికి కూడా కొత్త అస్త్రం చేరినట్లైంది. చూడాలి మరి ఇతడు ఎలాంటి ప్రదర్శన చేస్తాడో..

## విరాట్ వేలి గాయం పెద్దదేమీ కాదు

### ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్ వివరణ

### సిరాజ్ ను రిటైన్ చేసుకోనందుకు బాధ లేదు

గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్ సందర్భంగా గాయపడిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి సంబంధించిన అప్డేట్ వచ్చింది. ప్రస్తుత తన పరిస్థితిని గురించి ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్ వివరించాడు. విరాట్ కి అయిన వేలి గాయం పెద్దదేమీ కాదని, ప్రస్తుతం తాను ఫైన్ గానే ఉన్నాడని వ్యాఖ్యానించాడు. ఇక చిన్నస్వామి స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లక 169 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ లియామ్ లివింగ్ స్టన్ (40 బంతుల్లో 54, 1 ఫోర్, 5 సిక్సర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ మూడు వికెట్లతో సత్తా చాటాడు.

అనంతరం గుజరాత్ ఛేదనను 17.5 ఓవర్లలో 2 వికెట్లకు 170 పరుగులు చేసి, పూర్తి చేసింది. బ్యాటర్ జోస్ బట్లర్ (39 బంతుల్లో 73 నాటౌట్, 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక ఫిఫ్టీతో చెలరేగాడు. తాజా విజయంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్-4కి ఎగబాకింది. నిజానికి ఆర్సీబీ తరపునే సిరాజ్ కు గుర్తింపు వచ్చింది. ఐపీఎల్లో ఆడిన తరవాత కోహ్లీ ప్రోత్సాహంతో జాతీయ జట్టు వరకు చేరుకున్నాడు. ఇక గతేదాడి వేలంలో సిరాజ్ ను ఆర్సీబీ రిటైన్ చేసుకోలేదు. దీంతో గుజరాత్ టైటాన్స్ తనను వేలంలో దక్కించుకుంది. ఇక బెంగళూరులో ఆడిన అనుభవం ఉన్న సిరాజ్.. పరిస్థితులను బాగా ఉపయోగించుకుని మూడు వికెట్లు సాధించాడు. దీంతో గుజరాత్ ఈ



మ్యాచ్ లో పై చేయి సాధించింది. సిరాజ్ ను రిటైన్ చేసుకోనందుకు బాధేమీ లేదని, ప్రస్తుతమున్న బౌలింగ్ లైనప్ తో హేపీగానే ఉన్నామని ఫ్లవర్ తెలిపాడు. పవర్ ప్లేలో దూకుడుగా ఆడబోయి, ఆర్సీబీ బొక్కాబోర్లా పడింది. వేగంగా పరుగులు సాధించాలని చూసి, నాలుగు వికెట్లన పవర్ ప్లేలో కోల్పోయామని, అదే దెబ్బకొచ్చిందని ఫ్లవర్ తెలిపాడు. ఇక జీటీ మాత్రం.. ఛేదనలో నింపాదిగా ఆడి, వికెట్లను కాపాడుకుని, చివర్లో విజృంభించిందని ప్రశంసించాడు. ఇక ఈ మ్యాచ్ లో ఫలితం ద్వారా టోర్నీలో ఆర్సీబీ తొలి పరాజయాన్ని ఎదుర్కొంది. మరోవైపు జీటీ మాత్రం రెండో విజయాన్ని సాధించింది. ప్రస్తుత పాయింట్ల పట్టికను పరిశీలించినట్లయితే తాజా ఫలితంతో ఆర్సీబీ టాప్ ప్లేస్ నుంచి మూడో స్థానానికి దిగజారింది. గుజారత్ టైటాన్స్ నాలుగో ప్లేస్ ను దక్కించుకుంది. ఇక గురువారం మాజీ చాంపియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్, డిఫెండింగ్ చాంపియన్స్ కోల్కతా నైట్ రైడర్స్ తో తలపడ్నుతుది. గతేడాది ఆడిన మూడు మ్యాచ్ ల్లో కోల్ కతానే నెగ్గింది. లీగ్ మ్యాచ్ లో నాలుగు పరుగులతో నెగ్గిన కేకేఆర్.. ఆ తర్వాత జరిగిన క్వాలిఫయర్ 1, ఫైనల్లో ఎనిమిదేసి వికెట్లతో విజయం సాధించింది. దీంతో ఈ సారి కేకేఆర్ పై విజయం సాధించాలని సన్ పట్టుదలగా ఉంది.

# 'హోం టౌన్' వెబ్ సిరీస్ చూస్తే మీ సొంతూరు గుర్తుకు వస్తుంది

- స్పెషల్ ప్రివ్యూ షో ఈవెంట్ లో నటుడు రాజీవ్ కనకాల

ఆహా సబ్ స్కైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఈ నెల 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ రోజు మీడియా మిత్రులకు 'హోం టౌన్' వెబ్ సిరీస్ స్పెషల్ ప్రివ్యూ ప్రదర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో

నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ – 'హోం టౌన్' వెబ్ సిరీస్ లో నటించే అవకాశం రావడం సంతోషంగా భావిస్తున్నా. ఈ సిరీస్ ను బిగ్ స్క్రీన్ మీద మీతో పాటే నేనూ చూస్తున్నా. మిగతా ఎపిసోడ్స్ మరింత ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి. ఈ ప్రివ్యూ చూసిన వారిలో కొందరికి తమ సొంత ఊరు, మరికొందరికి తమ గత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి ఉంటాయి. ఈ సిరీస్ లో పిల్లల అల్లరి చూస్తుంటే 35 ఏళ్లు వెనక్కి వెళ్లిన ఫీలింగ్ కలిగింది. నవీన్ మేడారం గారు 'హోం టౌన్' వెబ్ సిరీస్ కు బ్యాక్ బోన్ గా ఉండి నడిపించారు. అలాగే మా డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లే అందరికీ కనెక్ట్ అయ్యేలా సిరీస్ రూపొందించారు. టెక్నికల్ సైడ్ మంచి క్వాలిటీతో ఈ సిరీస్ తెరకెక్కింది. నాతో పాటు కలిసి నటించిన ఝాన్సీ గారికి ఇతర టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

నిర్మాత నవీన్ మేడారం మాట్లాడుతూ– 90's ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ తర్వాత మా సంస్థలో చేసిన వెబ్ సిరీస్ 'హోం టౌన్'. 90's ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ లో ఆ ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్ స్టార్స్ ఎలా అయ్యారో 'హోం టౌన్' సిరీస్ రిలీజ్ తర్వాత కూడా ఇక్కడున్న ఈ ముగ్గురు పిల్లలకు కూడా అలాంటి గుర్తింపు వస్తుంది. ఈ సిరీస్ ను చేసే అవకాశం ఇచ్చిన ఆహా ఓటీటీకి థ్యాంక్స్. 'హోం టౌన్' ప్రొడ్యూస్ చేయడంలో దేవ్ దీప్ గాంధీ కుండు సినిమాటోగ్రాఫీ, సురేష్ బొబ్బిలి మ్యూజిక్..ఇలా నా టెక్నికల్ టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. 'హోం టౌన్' మా ఎంఎన్ ఓపీ బ్యానర్ కు మంచి పేరు తీసుకొస్తుందని ఆశిస్తున్నా. అన్నారు.

డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లే మాట్లాడుతూ – మనలో చాలా మంది ఊరి నుంచి సిటీకి వచ్చిన వాళ్లమే. విదేశాలకు వెళ్లినా మనకంటూ ఓ స్పెషల్ ప్లేస్ ఉంటుంది. అదే మన సొంతూరు. సొంతూరుతో ముడపడిన జ్ఞాపకాలను మర్చిపోలేం. అలాంటి ఎమోషన్స్ అన్నీ 'హోం టౌన్' వెబ్ సిరీస్ లో మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. చివరి ఎపిసోడ్ మాత్రం మిస్ కావొద్దు. ఈ సిరీస్ చేసే అవకాశం ఇచ్చిన నా ప్రొడ్యూసర్ నవీన్ గారికి, ఆహాకు థ్యాంక్స్ చెబుతున్నా. మొదటి రోజు నుంచే నన్ను రాజీవ్ కనకాల గారు సపోర్ట్ చేశారు. ప్రజ్వల్ నటుడిగానే కాదు రైటింగ్ సైడ్ కూడా అసిస్ట్ చేశాడు. ప్రతి ఆర్టిస్ట్ తమ బెస్ట్ పర్ ఫార్మెన్స్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ అన్నకు, మిగతా టీమ్ అందరికీ థ్యాంక్స్. అన్నారు.



మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ – 'హోం టౌన్' వెబ్ సిరీస్ ఈవెంట్ కు వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న అందరికీ థ్యాంక్స్. ఈ సిరీస్ కు వర్క్ చేయడం హ్యాపీగా అనిపించింది. డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డిని చూస్తే సందీప్ రెడ్డి వంగాలా అనిపించారు. చివరి ఎపిసోడ్ లో ఎన్నో ట్విస్ట్స్ ఉంటాయి. మిస్ కాకుండా చూడండి. అన్నారు.

యాక్టర్ ప్రజ్వల్ యాద్మ మాట్లాడుతూ – 'హోం టౌన్' వెబ్ సిరీస్ లో నటించే అవకాశం కల్పించిన నవీన్ మేడారం గారికి ఆహాకు థ్యాంక్స్. డైరెక్టర్ శ్రీకాంత్ గారు నేను కొత్త యాక్టర్ అని చూడకుండా ఆడిషన్ చూసి అవకాశం ఇచ్చారు. ఆయనకు కృతజ్ఞతలు చెబుతున్నా. రాజీవ్ కనకాల గారు మమమ్మి ఎంతో ఎంకరేజ్ చేశారు. మమ్మల్ని ఈ వెబ్ సిరీస్ లో చూస్తే మన ఫ్రెండ్స్ బ్యాచ్ లో ఉండే క్యారెక్టర్స్ అన్నీ మీకు గుర్తొస్తాయి. ఝాన్సీ గారితో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. 90's ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ కు వచ్చిన గుర్తింపు మాలాంటి కొత్త నటీనటుల్లో ఎంతో నమ్మకాన్ని తీసుకొచ్చింది. ఒక వెబ్ సిరీస్ తో కూడా సినిమా కంటే ఎక్కువగా పేరు తెచ్చుకోవచ్చనే ఆశ కలిగించింది. ఆ సిరీస్ చేసిన సంస్థలో నాకు అవకాశం వచ్చింది, 'హోం టౌన్' సిరీస్ మా అందరికీ మంచి గుర్తింపు తెస్తుందని ఆశిస్తున్నాం. అన్నారు.

యాక్టర్ సాయిరామ్ మాట్లాడుతూ – 90's ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ తర్వాత మా అందరికీ మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత అదే సంస్థలో 'హోం టౌన్' సిరీస్ చేసే అవకాశం వచ్చింది. ఈ సిరీస్ తో నాకు ఎన్నో మంచి మెమొరీస్ దక్కాయి. రాజీవ్ గారితో నాకు ఎక్కువగా సీన్స్ లేవు గానీ సెట్ లో బాగా ఎంజాయ్ చేశాం. ప్రజ్వల్, అనీ, అనిరుధ్...ఇలా మా గ్యాంగ్ అంతా మిమ్మల్ని బాగా ఎంటర్ టైన్ చేస్తుంది. ఆహాలో 'హోం టౌన్' తప్పకుండా చూడండి. అన్నారు.

యాక్టర్ అనిరుధ్ మాట్లాడుతూ – 'హోం టౌన్' వెబ్ సిరీస్ కు రాజీవ్ గారి తర్వాత సెలెక్ట్ అయ్యింది నేనే. ఈ సిరీస్ లో శాస్త్రి అనే క్యారెక్టర్ లో నటించాను. డైరెక్టర్ శ్రీకాంత్ గారు నన్ను చూడగానే నా కథలో శాస్త్రి క్యారెక్టర్ నువ్వేరా అని వెంటనే కన్ఫర్మ్ చేశారు. చెడు చూడకు, మాట్లాడకు, వినకు అనే మూడు కోతుల్లా ప్రజ్వల్, సాయిరామ్ నా క్యారెక్టర్స్ ఉంటాయి. ఈ సిరీస్ తో మా అందరికీ మంచి గుర్తింపు దక్కుతుందని ఆశిస్తున్నాం. అన్నారు.

యాక్ట్రెస్ అనీ మాట్లాడుతూ – 'హోం టౌన్' వెబ్ సిరీస్ లో ఆఫర్ వచ్చినప్పుడు ఈ సిరీస్ తప్పకుండా బాగుంటుంది. నా కెరీర్ కు మంచి ప్రాజెక్ట్ అవుతుందని అనిపించింది. సెట్ లో మాకు డైరెక్టర్ శ్రీకాంత్ గారు ఎంతో ఫ్రీడమ్ ఇచ్చి వర్క్ చేయించారు. అందుకే సీన్స్ అన్నీ చాలా బాగా వచ్చాయి. రాజీవ్, ఝాన్సీ గారితో కలిసి నటించడం హ్యాపీగా ఉంది.
చివరి ఎపిసోడ్ ఎలా ఉంటుందో అనే సస్పెన్స్ నేను కూడా ఫీల్ అవుతున్నా. మీతో పాటు నేనూ ఆహాలోనే ఆ ఎపిసోడ్ చూడాలి. ప్రజ్వల్, సాయిరామ్, అనిరుధ్ క్యారెక్టర్స్ హిలేరియస్ గా ఉంటాయి. మీరంతా మా 'హోం టౌన్' సిరీస్ ను చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

యాక్ట్రెస్ శ్రావ్య మాట్లాడుతూ – ఈ బ్యానర్ లో గతంలో 90's ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ లో నటించాను. ఇప్పుడు 'హోం టౌన్' సిరీస్ చేశాను. ఈ వెబ్ సిరీస్ లో సమీర అనే క్యారెక్టర్ లో నటించాను. ఫస్ట్ టైమ్ నా కెరీర్ లో ఒక ముస్లిం క్యారెక్టర్ చేశాను. ఈ పాత్రలో బాగా నటించానంటే అందుకు మా డైరెక్టర్ శ్రీకాంత్ గారు ఇచ్చిన ఫ్రీడమ్ కారణం. 'హోం టౌన్' వెబ్ సిరీస్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. అన్నారు.



# 'అర్జున్ S/O వైజయంతి' ఏప్రిల్ 18న వరల్డ్ వైడ్ రిలీజ్

నందమూరి కళ్యాణ్ రామ్ హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/O వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా టీజర్ కు ఇప్పటికే ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'నాయల్ది' చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మూవీ టీం దూకుడుగా ప్రమోషన్లు చేస్తోంది. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ తల్లిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని ప్రకటించారు.

ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమాకి రాబోయే వేసవి సెలవుల అడ్వాంటేజ్ కానున్నాయి. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో కళ్యాణ్ రామ్ ను ఇంతకు ముందెన్నడూ చూడని మాస్, యాక్షన్ అవతార్ లో కనిపిస్తున్నారు. తన ఇంటెన్స్ ప్రజెన్స్ సినిమాలోని క్యారెక్టర్ పవర్ ఫుల్ వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఈ మూవీ వండర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది, కళ్యాణ్ రామ్ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తారు. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. రిలీజ్ డేట్ ని లాక్ చేయడంతో మేకర్స్ ప్రమోషనల్ యాక్టివిటీస్ ని మరింత ముమ్మరం చేయనున్నారు.

# ZEE5లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌తో దూసుకుపోతోన్న సందీప్ కిషన్ 'మజాకా'

ఉగాది సందర్భంగా ZEE5 తన వీక్షకులకు రెట్టింపు వినోదాన్ని ఇచ్చిన సంగతి తెలిసిందే. ZEE5లో తాజాగా వచ్చిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మజాకా 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను క్రాస్ చేసింది. మజాకా ప్రస్తుతం టాప్‌లో ట్రెండ్ అవుతోంది. త్రినాథ రావు నక్కిన దర్శకత్వం వహించిన మజాకా చిత్రం అందరినీ ఆకట్టుకుంటోంది. కామెడీ, రొమాన్స్, తండ్రీకొడుకుల సెంటిమెంట్ ఇలా అన్ని అంశాలతో తెరకెక్కించిన మజాకా ప్రస్తుతం ఓటీటీ ఆడియెన్స్‌ను మెప్పిస్తోంది.

రావు రమేష్, సందీప్ కిషన్ కాంబినేషన్ సీన్లకు ఆడియెన్స్ ఫిదా అవుతున్నారు. తండ్రి-కొడుకులుగా నవ్విస్తూ, ఏడ్పించేసేలా చేసిన వారి నటన అందరినీ ఆకట్టుకుంది. మజాకా చిత్రంలో కామెడీతో పాటుగా మంచి సందేశాన్ని కూడా అందించారు. రీసెంట్‌గా వచ్చిన రఘు తాత, కుడుంస్థాన్, విమానం వంటి చిత్రాలు కామెడీతో పాటుగా ఫ్యామిలీ ఎమోషన్స్‌ను కూడా చూపించారు. ప్రస్తుతం మజాకా చిత్రం కూడా ZEE5 ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలో..

ZEE5లో SVOD సౌత్ వైస్ ప్రెసిడెంట్ లాయిడ్ జేవియర్ మాట్లాడుతూ .. 'ప్రాంతీయ చిత్రాల్లో



ప్రస్తుతం మజాకా చిత్రం ZEE5లో ట్రెండ్ అవుతోంది. తెలుగులో కొత్త మైలురాయిని నెలకొల్పిన మజాకా అద్భుతమైన విజయంతో మేము చాలా సంతోషంగా ఉన్నాము. రావు రమేష్, సందీప్ కిషన్ కాంబోని అందరూ ఇష్టపడుతున్నారు. తండ్రీకొడుకులుగా వారిద్దరి నటన అందరినీ ఆకట్టుకుంది. ఈ విజయం మా ప్రేక్షకులకు మంచి కంటెంట్‌ను అందించే ZEE5 నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుంది' అని అన్నారు.

రావు రమేష్ మాట్లాడుతూ .. 'మజాకాకు వచ్చిన అద్భుత స్పందన చూసి నేను నిజంగా థ్రిల్ అయ్యాను. లవ్, కామెడీ, ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ను జనాలు ZEE5 లో ఇంత ఆదరించడం చూస్తుంటే ఆనందంగా ఉంది. ప్రేక్షకుల నుండి వచ్చిన సానుకూల స్పందన చూసి ఎంతో ఆనందమేస్తోంది. ఇంత మంచి చిత్రంలో నాకు అవకాశం ఇచ్చి వారికి ఎప్పుడూ నేను కృతజ్ఞుడినే' అని అన్నారు.

సందీప్ కిషన్ మాట్లాడుతూ .. 'డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో మజాకాకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి ఎంతో సంతోషంగా ఉంది. పక్కింటి అబ్బాయిలా ఉండే కృష్ణ పాత్రను పోషించడం సవాల్‌గా అనిపించినా.. అలాంటి పాత్రను పోషించడం ఆనందంగా ఉంది. మజాకా అద్భుతమైన వినోదాన్ని పంచే చిత్రం. కామెడీతో పాటుగా ఫ్యామిలీ ఎమోషన్స్‌ను చూపించే ఈ చిత్రానికి ఇంతటి ఆదరణ లభిస్తుండటం ఆనందంగా ఉంది. మా సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్' అని అన్నారు.

మీరు ఇంకా సినిమా చూడకపోతే వెంటనే ZEE5లో 'మజాకా'ను చూసేయండి!

ZEE5 గురించి
ZEE5 భారతదేశం మరియు భారత దేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మరియు లక్షలాది మంది వినోద ప్రియులకు బహుభాషా కథకుడు. ZEE5 గ్లోబల్ కంటెంట్ పవర్‌హౌస్ అయిన ZEE ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ZEEL) నుండి వచ్చింది. వినియోగదారులకు ఎంపిక చేసుకునే తిరుగులేని వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్; ఇది 3,400+ కంటే ఎక్కువ సినిమాలు; 200+ టీవీ షోలు, 170+ ఒరిజినల్స్, 5 లక్షల+ గంటల ఆన్-డిమాండ్ కంటెంట్‌తో కూడిన విస్తారమైన మరియు విభిన్నమైన కంటెంట్ లైబ్రరీని అందిస్తుంది. 12 భాషలలో (ఇంగ్లీష్, హిందీ, బెంగాలీ, మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠీ, ఒరియా, భోజ్‌పురి, గుజరాతీ మరియు పంజాబీ) విస్తరించి ఉన్న కంటెంట్ ఆఫర్‌లో ఉత్తమ ఒరిజినల్స్, భారతీయ మరియు అంతర్జాతీయ సినిమాలు, టీవీ షోలు, సంగీతం, పిల్లల ప్రదర్శనలు, ఎడ్‌టెక్, సినీప్లేలు, వార్తలు, లైవ్ టీవీ మరియు ఆరోగ్యం & జీవనశైలి ఉన్నాయి. గ్లోబల్ టెక్ డిస్రప్టర్లతో భాగస్వామ్యం నుండి ఉద్భవించిన బలమైన డీప్-టెక్ స్టాక్, ZEE5 బహుళ పరికరాలు, పర్యావరణ వ్యవస్థలు, ఆపరేటింగ్ సిస్టమ్‌లలో 12 నావిగేషనల్ భాషలలో సజావుగా మరియు హైపర్-వ్యక్తిగతీకరించిన కంటెంట్ వీక్షణ అనుభవాన్ని అందించడానికి వీలు కల్పించింది.

# ఓదెల 2'లో నా క్యారెక్టర్ చాలా ఇంపాక్ట్ ఫుల్ గా ఉంటుంది

సినిమా ఆడియన్స్ కి గ్రేట్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది

## హీరోయిన్ హెబ్బా పటేల్

**తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ హెబ్బా పటేల్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.**

ఓదెల రైల్వే స్టేషన్ సినిమా చేసినప్పుడు దీనికి సీక్వెల్ ఉంటుందని అనుకున్నారా?
-ఓదెల రైల్వే స్టేషన్ లాక్ డౌన్ టైం లో చేసిన సినిమా. కరోనా కారణంగా షూటింగులన్నీ ఆగిపోయాయి. మళ్లీ ఎప్పుడు మొదలవుతాయో కూడా తెలియని సమయంలో సంపత్ నంది గారు అండ్ టీం ధైర్యంగా ముందుకు వచ్చి ఓదెల చేయడం జరిగింది. నిజానికి ఆ సమయంలో దీనికి సీక్వెల్ అవుతుందని నేను అనుకోలేదు. సినిమా చాలా మంచి విజయాన్ని అందుకుంది. మేము ఊహించిన దాని కంటే గొప్ప విజయం దక్కింది. సినిమా చూసిన ప్రేక్షకులంతా చాలా బావుందని మెచ్చుకున్నారు. అయితే అప్పుడు కూడా ఈ సినిమాకి సీక్వెల్ ఈ స్థాయిలో ఉంటుందని, ఇంత గ్రాండ్ స్కేల్లో సీక్వెల్ వస్తుందని నేను ఊహించలేదు. కరోనా సమయంలో ఒక చిన్న ప్రయత్నంగా మొదలుపెట్టిన ఓదెల ఘనవిజయాన్ని అందుకొని, ఇప్పుడు ఇంత గ్రాండ్ స్కేల్లో సీక్వెల్ ఓదెల 2ని ప్రేక్షకులకు ముందు తీసుకురావడం చాలా ఆనందంగా ఉంది.

ఓదెల 1 కి ఓదెల 2 కి డిఫరెన్స్ ఏంటి?
-ఓదెల1 అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఓదెల 2 సూపర్ నేచురల్ థ్రిల్లర్. ఓదెల కంటే ఓదెల2 మచ్ బిగ్గర్. చాలా అద్భుతమైనటువంటి ఎలిమెంట్స్ ఉంటాయి. ఆడియన్స్ కి గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది.

తమన్నా గారితో మీ కాంబినేషన్ సీన్స్ ఎలా ఉంటాయి?
-ఇందులో తమన్నా గారితో నాకు కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి. తను నా సిస్టర్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. అయితే సినిమాలో ఎక్కువ శాతం నేను జైల్ ఎపిసోడ్స్ లో కనిపిస్తాను. ఫస్ట్ పార్ట్ లో నా క్యారెక్టర్ ఎంత ఇంపాక్ట్ చూపించిందో ఈ సెకండ్ పార్ట్ లో కూడా అంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది.

-కుమారి 21ఎఫ్ సినిమా నాకు ఒక ఫేమ్ తీసుకొచ్చింది. ఓదెల సినిమా యాక్టర్ గా నాకు ఒక క్రెడిబిలిటీ ఇచ్చింది. నేను అన్ని రకాల పాత్రలు చేయగలనని నమ్మకాన్ని కల్పించింది. ఒక నటిగా ఓదెల నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

సంపత్ నంది గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?
-సంపత్ గారు విజనరీ ఫిలిం మేకర్. ఆయన ఫస్ట్ ఓదెల కథలో నా క్యారెక్టర్ చెప్పినప్పుడు నాకే షాకింగ్ అనిపించింది. అంత పర్ఫార్మెన్స్ బేస్డ్ క్యారెక్టర్ నేను చేయగలనా? అనిపించింది. అయితే సంపత్ గారు ప్రయత్నించమని చెప్పారు. ఆయన నాపై అలాంటి నమ్మకాన్ని ఉంచడం చాలా ఆనందంగా అనిపించింది. ఆయన నమ్మకం నాకు మరింత కాన్ఫిడెన్స్ ఇచ్చింది. సంపత్ గారు చాలా నైస్, కైండ్ పర్సన్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

తమన్నా నుంచి ఎలాంటి విషయాలు నేర్చుకున్నారు?
-తమన్నా గారు ప్రతి క్యారెక్టర్ ని చాలా సీరియస్ గా తీసుకుంటారు. ఒక క్యారెక్టర్ కోసం ఆమె ప్రిపేర్ అయ్యే విధానం నాకు చాలా నచ్చింది. ఓదెల2 కోసం చాలా అద్భుతంగా ప్రిపేర్ అయ్యారు. నిజానికి ఓదెల సినిమా చేస్తున్నప్పుడు నా క్యారెక్టర్ గురించి నేను ముందుగా ఏం ప్రిపేర్ కాలేదు. తమన్నా గారిలా హోంవర్క్ నేనెప్పుడూ చేయలేదు. ఫ్యూచర్లో అలాంటి హోంవర్క్ చేయాలని నేర్చుకున్నాను.

అశోక్ తేజ గారి డైరెక్షన్ గురించి?
-ఓదెల సినిమా నుంచి ఆయనతో కలిసి పని చేశాను. ఆయన చాలా క్లారిటీతో ఉంటారు. సంపత్ నంది గారు, అశోక్ తేజ గారు మంచి టీం వర్క్ తో పని చేస్తారు. అశోక్ తేజ గారితో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్.

నిర్మాత మధు గారి గురించి?
-మధుగారు ప్రాజెక్ట్ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లారు. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని చాలా గ్రాండ్ స్కేల్ లో నిర్మించారు. ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించి ఆయనకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుకుంటున్నాను.

-ఈ సినిమా ముహూర్తాన్ని కాశీలో చేయడం జరిగింది. అలాగే టీజర్ ని కుంభమేళాలో లాంచ్ చేసాం. ఈ కథ స్పిరుచువాలిటీ, డివోషనల్ తో ముడిపడి ఉంటుంది. మాకు ఆ డివైన్ పవర్ కూడా సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నాం.

అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ గురించి?
-అజనీస్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ ఎసెట్. ఆయన మ్యూజిక్ తో సినిమాని మరో లెవెల్ కి తీసుకెళ్లారు. బ్యాగ్రౌండ్ స్కోరు ఎక్స్ట్రార్డినరీగా ఉంటుంది. ఒక సూపర్ నేచురల్ థ్రిల్లర్ కి కావాల్సిన పర్ఫెక్ట్ మ్యూజిక్ ఇచ్చారు.

వశిష్ట గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?
-ఓదెల1 లో ఫస్ట్ టైం ఆయనతో కలిసి నటించాను. తను అద్భుతమైన నటుడు. తనతో కలసి యాక్ట్ చేస్తున్నప్పుడు మనం కూడా అద్భుతంగా నటించాలనే ఇన్స్పిరేషన్ వస్తుంది.

ఇండస్ట్రీలో పదేళ్లు పూర్తి చేసుకున్నారు కదా.. ఈ జర్నీ ఎలా ఉంది?
-ఈ ప్రయాణం ఆనందంగానే ఉంది. అప్స్ అండ్ డౌన్స్ ఉన్నాయి. అయితే ఒక నటిగా నేను ఎప్పుడూ హ్యాపీగానే ఉంటాను. సక్సెస్ ఫెయిల్యూర్ ఏది ఫైనల్ కాదు. పనిచేసుకుంటూ వెళ్లడమే మన చేతిలో ఉంది. ఈ జర్నీలో చాలా విషయాలు నేర్చుకున్నాను. మరో 10 ఏళ్లు నటిగా ప్రయాణిస్తానని నమ్మకం ఉంది.

మీకు ఎలాంటి క్యారెక్టర్స్ చేయాలని ఉంది?
-ఇప్పటివరకు చాలా జోనర్స్ సినిమాలు ట్రై చేశాను. ఒక ఫుల్ ఫుల్ ఫ్లెడ్జ్ కామెడీ ఎంటర్టైనర్ చేయాలనుంది.

కొత్త ప్రాజెక్ట్స్ గురించి?
-తెలుగులో ఓ రెండు సినిమాలు రిలీజ్ కు రెడీగా అవుతున్నాయి. ఒక కన్నడ సినిమా చేస్తున్నాను. నెక్స్ట్ మంత్ స్టార్ట్ కాబోతుంది.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756